నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
23.03.2026

# హైదరాబాద్ నగర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 130 – సుభాష్ నగర్ డివిజన్ (292 డివిజన్) పరిధి సూరారం బస్ స్టాప్ వద్ద నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో భాగంగా ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు యూ.సాయి, భరత్ మరియు వారి మిత్రబృందం సభ్యులు, అదేవిధంగా రాజీవ్ గృహకల్ప కు చెందిన అందెం రాజేష్ మరియు వారి మిత్రబృందం సభ్యులు సుమారు 500 మంది బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే గారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాబ్ నగర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరం తో పాటు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ఇటు అభివృద్ధి, అటు సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. చత్రపతి శివాజీ యూత్ సభ్యులు : రాహుల్, రాము, పవన్, చంటి, కిషోర్, లడ్డు, ప్రవీణ్, నవీన్, టి. సాయి, వెంకట్, మణి, వెంకట సాయి, కె.హరి, రాజేష్, సూరజ్....రాజీవ్ గృహకల్ప :- అందెం రాజేష్, రామకృష్ణ, మహేందర్, హేమంత్, రాకేష్, శ్రీకాంత్, వంశీ, వినయ్ కుమార్...ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్



నాయకులు రాజ్ కుమార్, తారా సింగ్, వలీ బాయ్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కరాటే శ్రీను, రాజు, మైత్రి నగర్ రాజు, సత్యనారాయణ గౌడ్, కిషోర్ ముదిరాజ్, బైరేష్ గౌడ్, మహేష్ గౌడ్, చందు, వేణు, అనిల్, మునీర్, జహీర్, మిరాజ్, కావాలి రవి, కట్టా సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జూ తక్షణమే వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలి

## - హైకోర్టు న్యాయవాది తాళ్లపల్లి మధుకర్ డిమాండ్

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ మార్చ్ 22;):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆదివారం రోజున విలేకరుల సమావేశంలో తాళ్లపల్లి మధుకర్ హైకోర్టు న్యాయవాది మాట్లాడుతూజనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జూ మాట్లాడిన అనుచితవాక్యాలను అనగా మాటే శాసనం.. నేను చెప్పిందే వేదం' అన్నట్టుగా జనగామ కలెక్టర్ సందీప్కుమార్ ఝా వ్యవహారశైలి వివాదాస్పదం అవుతున్నది. విధుల్లో చేరినప్పటి నుంచి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు అధికార యంత్రాంగాన్ని ఇరుకున పెడుతుండగా, కలెక్టర్ బాధితులు న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కుతున్నారు. కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు ఆయనకు వ్యతిరేకంగా రోడ్డెక్కి నిరసనలకు దిగుతున్నారు. సమీకృత కలెక్టరేట్కు ముందు రోడ్డుపై గోడకు ఓ మూలన డీఆర్డీఏ సహకారంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యాపార నిర్వహణకు గత కలెక్టర్ షేక్ రిజ్వాన్బాషా అనుమతించారు. దళిత మహిళలు అక్కడ ఏర్పాటు చేసుకున్న వనిత టీ స్టాల్, విజయ మిల్ పార్లర్ను ఆయనే స్వయంగా ప్రారంభించారు.జనగామ కలెక్టర్గా సందీప్కుమార్ బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజులకే, ఇప్పుడు ఆ దుకాణాలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం వివాదానికి కారణమైంది. కలెక్టర్ నిర్ణయాన్ని నిరసిస్తూ సీపీఎం, జేఏసీ, ప్రజాసంఘాలు దళిత మహిళలకు మద్దతుగా ఆందోళన చేశాయి. అయినా లెక్క చేయకుండా పలుమార్లు దుకాణాల తొలగింపునకు అధికారులను పురమాయించడంతో, బాధిత మహిళలు హైకోర్టును ఆశ్రయించి తాతాలిక మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నారు. కోర్టు ఆదేశాలతో బాధిత మహిళలు షాపులు తెరిచి వ్యాపారం కొనసాగిస్తుండగా ఫుడ్ ఇన్స్పెక్టర్ను పంపించి తనిఖీలు చేయించడంతోపాటు నిర్వాహకులతో తెల్లకాగితాలపై సంతకాలు తీసుకున్నారు. దీనిపై శనివారం వారు స్వయంగా కలెక్టర్ను కలిసి గోడు వెళ్లబోసుకునేందుకు ప్రయత్నించారు.ఆయన వారితో మాట్లాడేందుకు ఇష్టపడకపోవడంతో కాళ్లపై పడి ప్రాధేయపడేందుకు ప్రయత్నించారు. 'అయ్యా కలెక్టర్ సారు.. మా మీద కరుణ చూపండి.. మా ఉపాధిని తొలగించకండి.. మా వనిత టీ స్టాల్ను కొనసాగించుకోవడానికి సహకరించండి.. ఫుడ్ ఇన్స్పెక్టర్, ఇతర అధికారులతో వేధింపులు ఆపండి.. నీకాళ్లు మొకుతా' అని వేడుకున్న టీ స్టాల్ నిర్వాహకురాలు పాలమాకుల చిన్న మంజుల ఆమె భర్త కనకయ్య వైపు కనీసం చూడకుండా పోతుంటే కలెక్టర్ కాళ్లపై పడేందుకు ప్రయత్నించారు. కలెక్టర్ వెంట ఉన్న గన్మెన్ నర్సయ్య మహిళపై అభ్యంతరకరంగా చేయివేసి బలవంతంగా నెట్టేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. దీన్ని తీవ్రంగా నిరసించిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి.. కలెక్టర్ సాక్షిగా జరిగిన ఘటనకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, మహిళ మీద చేయి వేసిన గన్మెన్ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

### పండుగ రోజూ పరీక్ష

శనివారం రంజాన్ పండుగ రోజు కలెక్టర్ మరో వివాదానికి కారణమయ్యారు. జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం ఇటీవల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానంపై 14 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు, మల్టీ టాసింగ్ స్టాఫ్ పోస్టుకు జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయా పోస్టులకు దాదాపు 300 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే అందులో 101 మంది పేర్లను షార్ట్లిస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి 11 గంటలకు షార్ట్లిస్ట్ అయిన అభ్యర్థులు రంజాన్ పండుగ (శనివారం) సెలవు రోజు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్కు సర్టిఫికెట్ వెరిఫికేషన్కు రావాలని మెసేజ్లు వచ్చాయి. తమకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో ముస్లిం, మైనారిటీ యువకులు, మహిళలు సైతం పండుగను పక్కనబెట్టి కలెక్టరేట్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్కు వెళ్తే ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అభ్యర్థులకు అధికారులు పరీక్ష పెట్టారు. అందులోనూ షార్ట్లిస్ట్ అయిన 101 మందిలో కేవలం 89 మందినే ఎగ్జామ్స్ సెంటర్కు అనుమతించి 11 మందిని పరీక్ష రాయడానికి నిరాకరించడంపై బాధిత అభ్యర్థులు ఆగ్రహం, ఆందోళన వ్యక్తంచేశారు. కలెక్టర్, అధికారులు కుమ్మక్కై పోస్టులను అమ్ముకుని నిరుద్యోగులను ఆశ పెట్టి మోసం చేశారని బాధిత అభ్యర్థులు ఆవేదన చెందారు. డబ్బులు ఇచ్చిన వారినే ఎగ్జామ్ రాయడానికి అనుమతించారని పలువురు ఆరోపించారు. పైగా ఒక నేషనల్ హాలిడే అయిన రంజాన్ పండుగ రోజు ఎలా పరీక్ష పెడతారంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులందరికీ మళ్లీ ఎగ్జామ్స్ పెట్టాలని డిమాండ్ చేశారు.

### వాహనాల పార్కింగ్లోనూ వివక్ష



జనగామ కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు గతంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ల వాహనాలు పార్క్ చేసేవారు. దీన్ని పూర్తిగా మార్చి వేయించిన ప్రస్తుత కలెక్టర్.. ప్రధాన గేట్ గ్రిల్స్ తొలగించి రాజసం, దర్పం ఉట్టిపడేలా తన ఒక్కడి వాహనం మాత్రమే లోపల క్యాంటీన్ వద్ద పార్క్ చేయిస్తూ అదనపు కలెక్టర్ల వాహనాలను వెనుకవైపు పార్క్ చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గత కలెక్టర్ వినియోగించిన వాష్రూమ్ను వాస్తు పేరిట తొలగించి మార్పులు చేయించడం కూడా వివాదాస్పదం అవుతున్నది.

### కింది స్థాయి అధికారులు నిలబడాల్సిందే


కలెక్టర్ సందీప్కుమార్ఝా తన చాంబర్లో కేవలం గ్రూప్-1 అధికారులను మాత్రమే కూర్చోబెట్టి, మిగిలిన కింది స్థాయి జిల్లా అధికారులను దగ్గరకు రానివ్వకుండా పనిపై వెళ్తే నిలబెట్టి మాట్లాడటంపై అధికారులు గుర్రుగా ఉన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లకు జిల్లా వైద్యాధికారి సెలవులు మంజూరు చేసేవారు. కానీ ఈయన వచ్చిన తర్వాత అంతా తానే అన్నట్టు డీఎంహెచ్వోకు పీహెచ్సీ వైద్యులకు సెలవులు తానే ఇవ్వాలనే విధంగా వేధింపులకు పాల్పడుతున్నారని ప్రభుత్వ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఓ పీహెచ్సీలో పనిచేసే మహిళా డాక్టర్ తన భర్తకు ఆరోగ్యం బాగాలేదని సెలవుపై వెళ్లగా ఆమెను సస్పెండ్ చేశారు. ఆమె తన భర్తకు సంబంధించిన మెడికల్ ఫైల్ను కలెక్టర్కు చూపిస్తే అందంతా తనకు తెలియదంటూ ఆమెను విధుల్లోకి తీసుకునేందుకు నిరాకరించారని తెలుస్తున్నది. ఖాళీగా ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)గా కలెక్టర్ తనకు తానే ఎఫ్ఏసీ డీఈవోగా ఉత్తర్వులు ఇచ్చుకోవడంపై ఉపాధ్యాయ సంఘాలు విస్మయం వ్యక్తంచేశాయి. జిల్లా ప్రజాప్రతినిధులను సైతం కలెక్టర్ లెక్కచేయడం లేదని అంటున్నారు. తాజాగా ప్రభుత్వం 99 రోజుల ప్రణాళిక సభ కోసం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని ఓ ప్రాంతంలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉదయం 9.30 గంటలకు అక్కడికి వెళ్లారు. కలెక్టర్ మాత్రం 10.30 గంటలకు చేరుకున్నారు. అధికార పార్టీ ఎంపీలైనా, ప్రతిపక్ష ఎమ్మెల్యేలైనా కలెక్టర్ లెక్కచేయకుండా దూకుడుగా వెళ్తుండటంపై అన్ని వర్గాల నుంచి నిరసన వ్యక్తమవుతున్నది.వనిత టీ స్టాల్ తొలగించాలనడం అన్యాయం ; జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిజనగామ కలెక్టరేట్ సమీపంలోని వనిత టీ స్టాల్, విజయ మిల్ పార్లర్ను తొలగించకూడదని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డి సూచించారు. గత కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరేట్ కాంపౌండ్ బయట ఇద్దరు దళిత మహిళలకు డీఆర్డీఏ ద్వారా లోన్ ఇప్పించి కరెంటు కనెక్షన్ ఇచ్చి, ఫుడ్ సెక్యూరిటీ సర్టిఫికెట్ అందజేసి ఆయనే స్వయంగా ప్రారంభించిన వనిత టీ స్టాల్, విజయ మిల్ పార్లర్ను ప్రస్తుత కలెక్టర్ సందీప్కుమార్ ఝా తొలగించాలని ఆదేశించడం సరికాదని అన్నారు. టీ స్టాల్ తొలగిస్తే మహిళలు తీసుకున్న రుణాలు ఎలా చెల్లిస్తారో అధికారులు ఆలోచించాలని పేర్కొన్నారు.శనివారం ఆయన జనగామలో మీడియాతో మాట్లాడుతూ.. స్టాల్స్ తొలగింపును ఆపాలని తాను కలెక్టర్కు ఫోన్ చేసి విజ్ఞప్తి చేశానని, ఇప్పుడు లేఖ కూడా రాస్తున్నట్టు చెప్పారు. ఒక కలెక్టర్ ఇచ్చిన అనుమతిని మరో కలెక్టర్ అక్రమణ అనడం సరికాదని, దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. దళిత మహిళ హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నా.. ఫుడ్ ఇన్స్పెక్టర్, ఇతర అధికారులు ఆమెను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకొని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చిరు వ్యాపారులపై ప్రభుత్వ అధికారులు తమ ప్రతాపాన్ని చూపించొద్దని కోరారు. స్టాల్ నడవకపోతే వారు తెచ్చుకున్న అప్పులు తీర్చలేక రోడ్డున పడుతారని పేర్కొన్నారు. అధికారులు కోర్టు ఆదేశాలను గౌరవించి ఇద్దరు పేద మహిళల స్టాల్స్ను కొనసాగించాలని కోరారు.

# స్వామివారి కల్యాణంలో అన్న వితరణకు భారీ విరాళం

### - మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు చేతుల మీదుగా రూ. 2.50 లక్షలు అందజేత

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

శ్రీ రామ నవమి సీతా రామ కళ్యాణం సందర్భంగా గత ఏడాది మాదిరిగా ఈ సారీ కూడా భోజనం వ్యవస్థ ఏర్పాటు చేసిన ఇస్నాతి జలంధర్, గిరమోని భరత్, శ్రీశైలం గౌడ్ (లడ్డు ) కుందన్ రెమైండ్ షో రూమ్ కొట్టె ప్రవీణ్ మిత్రులు ఈ సారీ కూడా సీతా రామ కళ్యాణంనకు భోజనం వ్యవస్థ నిమిత్తం రూ2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయాలు) మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు, శ్రీనివాస్ చార్యులుకు అందజేశారు. ఇట్టి కార్యక్రంలో భాగంగా సాయి ఈశ్వర్ రెడ్డి, రాయల్ శంకర్, భూపాల్, ఒగ్గు కిషోర్ తదితరులు పాల్గొన్నారు..



# మస్జిద్ - ఈ - మహమ్మదీయ సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి టు బిహెచ్ కే సముదాయం వద్ద గల మస్జిద్ ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మతసామరస్యం వెల్లివిరియాలని, అందరూ కలిసికట్టుగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, శంభీపూర్ క్రిష్ణ, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మస్జిద్ కమిటీ సభ్యులు, 2 బిహెచ్కె సముదాయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధి కొరకు సంక్షేమ సంఘాలు చురుకుగా పనిచేయాలి

### - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఎం.ఎన్. రెడ్డి నగర్ కాలనీ ఫేజ్1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన లెటర్ హెడ్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కెపి. వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయ వద్ద ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీ ఫేస్ -1 వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన లెటర్ ప్యాడ్ ని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు మరియు కాలనీ అభివృద్ధి కోసం ఇటువంటి సంఘాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ట్రెజరర్ కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి విజయ్, వర్కింగ్ జనరల్ సెక్రెటరీ పరమేశ్వర్, అడ్వైజర్ సత్య రామ్, రవి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, రామిరెడ్డి, బాబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోమటి జయరామ్ కి ఎన్టీఆర్ అభిమానుల ఆత్మీయ సన్మానం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మియాపూర్ మయూరినగర్ డివిజన్ లో నల్లూరి పట్టాభిరామ్ , నలమటి నారాయణరావు , మండలపు రంగారావు ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిని చేపట్టిన శుభ సందర్భంగా కోమటి జయరామ్ కి ఎన్టీఆర్అభిమానుల ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా గరికపాటి మోహన రావు , రవికుమార్ యాదవ్ , బండ్ల గణేష్ , సారంగపాణి , కిలరి మనోహర్, పుల్లారావు , అడుసుమిల్లి శ్రీనివాస్ రావు మరియు విష్ణువర్ధన్, పి. ఆనందం, ఎ రంగరాజు, వి ఈశ్వరరావు. వి సుబ్రమన్యం, వి సుబ్బరాజు, వి శ్రీనివాస,బి శేషగో రావు, తాళ్లూరి రమేష్, కె.రాజేష్, శేషయ్య, రామకృష్ణ, జె.శ్రీనివాస్, శివ ప్రసాద్,సురేష్ బాబు, బి.వాసుకేశ్వరావు, ప్రభు,దినకర్, నాగేంద్ర, భాస్కరావు, సతీష్ యాదవ్,ముఖ్య నాయకులు మరియు అభిమానులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఎల్కతుర్తి మండలంలో రోడ్డు భద్రతకు పోలీసుల దృఢ చర్యలు ప్రమాద హెచ్చరిక బోర్డులతో అవగాహన పెంపు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు విశేషంగా ప్రశంసలు అందుకుంటున్నాయి తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాలను సమగ్రంగా గుర్తించి అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ప్రాణ భద్రతకు కట్టుబడి పనిచేస్తున్న తీరు ఆదర్శప్రాయంగా నిలిచింది ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సి.ఐ పులి రమేష్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ స్వయంగా పర్యవేక్షణ నిర్వహిస్తూ ఎల్కతుర్తి నుంచి వెళ్లే ప్రధాన రహదారులైన కరీంనగర్ సిద్దిపేట హన్మకొండ మార్గాలతో పాటు ఎల్కతుర్తి సెంటర్ వద్ద రోడ్డు ఇరువైపులా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు ఈ బోర్డుల ద్వారా వాహనదారులకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి మద్యం సేవించి వాహనం నడపరాదు తప్పు దారిలో ప్రయాణించవద్దు జంక్షన్ల వద్ద నెమ్మదిగా వెళ్లాలి ప్రమాద ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి వంటి కీలక రోడ్డు భద్రత సూచనలు స్పష్టంగా తెలియజేస్తున్నారు తెలుగు ఇంగ్లీష్ భాషల్లో ఏర్పాటు చేసిన ఈ బోర్డులు ప్రతి వాహనదారునికి సులభంగా అర్థమయ్యే విధంగా ఉండటం గమనార్హం ఈ సందర్భంగా పోలీస్ అధికారులు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో అఖిల్ శ్రీనివాస్ శ్రీధర్ తదితర పోలీస్ సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ చూపిస్తున్న ఈ కర్తవ్యనిబద్ధత అభినందనీయం రోడ్డు





భద్రతపై అవగాహనతో పాటు ప్రమాదాల నియంత్రణలో ఈ చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు ఎల్కతుర్తి పోలీసుల ఈ కృషి ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవడం ఖాయం.

# జీడిమెట్లలో శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, డా. అవిజే జేమ్స్, బేకు శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పండరి రావు, ప్రవీణ్ ముదిరాజ్ శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి, తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ ఆర్ఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**హయత్ నగర్ నీలగిరి వార్త (మార్చి22) :**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హయత్ నగర్ లోని ఆర్టీసీ కాలనీ సమీపంలోని ఆర్ఎక్స్ హాస్పిటల్ ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. హాస్పిటల్ చైర్మన్ రాజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హయత్ నగర్ సీఐ పల్స నాగరాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ నాగరాజు గౌడ్ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని, శిబిరంలోని సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా భావించి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందస్తుగా వ్యాధులను నివారించవచ్చు" అని సీఐ నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. ఆస్పత్రి చైర్మన్ రాజీవ్ మాట్లాడుతూ.. తమ ఆస్పత్రి ద్వారా నిరుపేదలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ శిబిరంలో వందలాది మందికి ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి ఇతర జనరల్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో హయత్ నగర్ పరిసర ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య బృందం, సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరంజన్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలి

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**తాండూరు,మార్చి 22 నీలగిరి వార్త :**

నిరంజన్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగవంతుని ప్రార్థించారు. ఆదివారం తాండూరు పట్టణంలో నిరంజన్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిరంజన్ గౌడ్ మృతి బాధాకరమని ఆయన లేని లోటు తీరనిది అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విటల్ నాయక్, బి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్, మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి, రమేష్, హరి గౌడ్ ,చింటూ ,కిషోర్, మన్నరెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# పూలపల్లి 4,5, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- పూలపల్లి సర్పంచ్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో - చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బీమ్ భరత్ కాండవ కప్పి ఆహ్వానించారు**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబు పెట్ మండలం**

పూలపల్లి గ్రామం నుండి 4వ ,5 వ వార్డు సభ్యుల కు గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారులి

**నూతన శివ రామ్ కిరాణ జనరల్ స్టోర్ షాప్ ను ప్రారంభించిన బీమ్ భరత్**

శంకర్ పల్లి మండలం అంతప్పగూడ గ్రామ సీనియర్ నాయకులు పెంటయ్య నూతన కిరాణ జనరల్ స్టోర్ షాప్ ను ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ..ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న అంతప్పగూడ సర్పంచ్ బీరయ్య ఉపసర్పంచ్ సప్న సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ బబ్బి నారే గూడెం సర్పంచ్ దీపిక దశరథ్ మాదారం సర్పంచ్ అంజయ్య ఉప సర్పంచ్ అనంతయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె మాధవరెడ్డి ఎస్ సుభిత్ గౌడ్ ఎస్ బాలరాజు గౌడ్ బి నర్సింగరావుజైపాల్ రెడ్డి కే చెన్నయ్య శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవదళ్ అధ్యక్షులు యం డి నసీరోద్దీన్ ఉపాధ్యక్షుడు పెంటా రెడ్డి పలుగుట్ట నర్సింలు శంకర్ పల్లి సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి పర్వేద సేవాదళ్ అధ్యక్షుడు జగదీష్ చెందిప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ అంతప్పగూడ గుబ్బడి పత్తేపూర్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యం

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్ నగర్ మున్సిపాలిటీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వృద్ధుడి శవం లభించిందని షాద్ నగర్ సీఐ సీతారాం తెలిపారు. మృతి చెందిన వృద్ధుడి వయస్సు సుమారు 65- 70 సంవత్సరాలు ఉంటాయని తెలిపారు. మృతి చెందిన వృద్ధుడు యాచకుడిగా స్థానికులు తెలిపారని పేర్కొన్నారు. ఎవరైనా మృతుని సంబంధికులు ఉంటే షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో సంప్రదించాలని సిఐ సీతారాం తెలిపారు.



# శ్రీరాముడు లోకానికి ఆదర్శం ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీరాముడు లోకానికి ఆదర్శమని ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహరావు అన్నారు. సూర్యాపేటలోని వేదాంత భజన మందిరం వద్ద ఆదివారం రాత్రి ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు రామాయణం పై అద్భుతమైన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడు మనసుని అదుపులో పెట్టుకొని తాను పితృవాక్య పరిపాలుడై తన తమ్ముళ్ళు లక్ష్మణున్ని భరతుని ప్రేమిస్తూ, లోకానికి ఆదర్శంగా నిలిచాడని ఆయన అన్నారు. అధికారం చేతికొచ్చినప్పటికీ కూడా నువ్వు అడవుల్లోకి వెళ్లాలని కైకేయి చెప్పగానే వెంటనే ఎదురు మాట్లాడకుండా రాముడు సీతాదేవితో కలిసి అడవులకు వెళ్లాడని, అంతటి గొప్పవాడు కాబట్టే రామచంద్ర మూర్తిని మనం ఈరోజు కూడా దేవుడిగా కొలుస్తున్నామని ఆయన అన్నారు. మానవుడు తన కోరికల్ని అదుపులో పెట్టుకోవాలని, కోరికలే వినాశనానికి మూలం అని, ఆయన అన్నారు. ఈ కోరికల వల్లనే సమస్త లోకమంతా కూడా నాశనం అవుతుందని అందుకే కోరికలను అదుపులో పెట్టుకున్న వాడే జ్ఞాని అవుతాడని ఆయన చెప్పారు. మనం చేసే మంచి పనుల వల్లనే భగవంతుడు మనల్ని రక్షిస్తాడని, భగవంతుని నామస్మరణ చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గరికపాటి నరసింహారావును సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీది




దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, ఆలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి నయా ట్రాఫిక్ రూల్స్

**నీలగిరి వార్త మార్చి 22, పినపాక ప్రతినిధి.**

హైదరాబాద్:వాహన యాజమానుల్లారా మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్ లో ఉన్నాయా? తర్వాత కట్టుకోవచ్చులే అని లైట్ తీసుకుంటున్నారా? ప్రభుత్వం ఎప్పుడైనా డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించినప్పుడు చూద్దాంలే అనుకుంటున్నారా?అయితే మీరు భారీ చిక్కుల్లో పడబోతున్నారు. ఏప్రిల్ 1, 2026 నుంచి ట్రాఫిక్ నిబంధనలు అస్స లు ఊహించని విధంగా కఠినం కాబోతున్నాయి. ఇకపై చలాన్లు కట్టకుండా తప్పించుకోవడం కుదరదు సరికదా.. మీ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ వ్యాప్తం గా ఈ కొత్త రూల్స్‌ను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నయా రూల్స్ కేంద్ర మోటార్ వెహికల్ నిబంధనలకు అనుగుణం గా తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలను భారీగా సవరించింది. కొత్త రూల్స్ ప్రకారం, ఒక వాహనంపై ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు ఉండి, వాటిని నిర్ణీత సమయంలోపు చెల్లించక పోతే.. ఆ వాహన యజ మాని డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కూడా ఫ్రీజ్ చేయబడుతుంది.



# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందించిన

- మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ తో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారుల వివరాలు: మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన 9 మంది లబ్ధిదారులకు మొత్తం ₹2,18,500 విలువైన చెక్కులను అందజేశారు.

క్రమసంఖ్య లబ్ధిదారుని పేరు కాలనీ మంజూరైన మొత్తం
1 సిహెచ్. అశోక్ బాలసరస్వతి నగర్ ₹24,0002 ఎం. భవ్య సాయికృష్ణ కాలనీ ₹60,000 3 ఆర్. శ్రీనివాస్ మారుతినగర్ ₹26,5004 ఆర్. బాలలక్ష్మి శివపురికాలనీ ₹20,5005 జి. అరుణ వర్ధారెడ్డి కాలనీ ₹17,0006 బి. సాయి మాధురి చింతల్ బస్తీ ₹6,0007 బి. పుష్ప ఓల్డ్ మల్కాజిగిరి ₹19,5008 టి. జోసఫ్ శారదనగర్ ₹13,5009 టి. హర్షిత శారదనగర్ ₹31,500మొత్తం ₹2,18,500ఈ కార్యక్రమంలో మురుగేష్, అమీనుద్దీన్, భాగ్యానంద, ప్రభాకర్ గౌడ్, నర్సింగ్ రావు, వాసు, నవీన్ మరియు ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగ ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవ ఎన్నిక

- ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం..

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఇల్లూరు లక్ష్మయ్యకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడుతూ నిరాడంబర మూర్తి, సేవా తత్పరులు అయిన ఇల్లూరు లక్ష్మయ్య ఈ అత్యున్నత పదవిని చేపట్టడం మన వైశ్య జాతికే గర్వకారణం. ఆర్యవైశ్య సమాజం యొక్క అభ్యున్నతి కోసం, కుల బాంధవుల ఐక్యత కోసం వారు చేస్తున్న కృషి అనన్యం వారి అనుభవజ్ఞుడైన నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ సామాజికంగా ఆర్థికంగా మరియు రాజకీయంగా మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాను.






# భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులది

- బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

132 - జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ గ్లోబల్ స్కూల్ వారి మొదటి బ్రాంచ్ ని బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు కలిగిన విద్యాసంస్థలు సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, విద్యాసంస్థ డైరెక్టర్లు పేట నాగూర్ బాబు, శశికాంత్ శర్మ, పేట దివ్య భారతి, మరియు రేఖ శర్మ బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గొరిగే బాలప్ప, తోకల నాగేశ్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలే గణేష్, అడప శేషు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.





# ప్రజా బడ్జెట్‌ను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్‌నగర్, మార్చి 22: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అట్టడుగు వర్గాల సంక్షేమానికి, విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధికి అద్దం పడుతోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ప్రధానాంశాలు:**

పారదర్శక పాలన: గత పదేళ్లలో జరిగిన పొరపాట్లను సవరించుకుంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
విద్య, వైద్యానికి పెద్దపీట: బడ్జెట్‌లో అంకెల గారడీకి తావులేదని, ఏకీకృత పాఠశాలలు, పౌష్టికాహారం మరియు విద్యా ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాల తీరు: అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా విమర్శలు చేయడం సరికాదని, గత పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన చరిత్ర వారిదేనని గుర్తు చేశారు. యువత భవిష్యత్తు: గతంలో పెరిగిన డ్రగ్స్ సంస్కృతిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, యువత జీవితాలను కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల కోసమే పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించాలని, అనవసర విమర్శలు మానుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పేదలను కార్మికులను గాలికొదిలేసినరాష్ట్ర బడ్జెట్

- సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు నిధుల కోతకు నిరసనగా షాపూర్ నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు ప్రభుత్వం కోత పెట్టింది. ప్రభుత్వం ప్రతిపాదిత బడ్జెట్‌ను సవరించి ఆయా తరగతులకు న్యాయం చేయాలని. రూ. 3, 24,233 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారని 2025-26లో బడ్జెట్‌లో రూ. 3,04,000 కోట్లకు పైగా ప్రతిపాదన పెట్టి దాదాపు రూ. 26వేల కోట్లు ఖర్చు పెట్టలేదని ఈ బడ్జెట్. కూడా అదే విధంగా ఉందని ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు. రైతు భరోసా కు రూ. 25 వేల కోట్లు అవసరముంటే, రూ. 18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించారని మహాలక్ష్మి పథకానికి మహిళలకు రూ. 2,500 ఊసే లేదని తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకుపైగా ఇండ్లు లేనివారుంటే, ఈ బడ్జెట్‌లో కేవలం రూ. 5,500 కోట్లు మాత్రమే ప్రతిపాదన చేశారని తెలిపారు. గృహ నిర్మాణానికి గతం కంటే కూడా ప్రస్తుత బడ్జెట్‌లో 1,344 కోట్లు కోత పెట్టారు. రూ. విద్యుత్ రంగానికి రూ. 326 కోట్లు తగ్గించారనీ, మైనారిటీల, వెనుక బడిన తరగతుల, గిరిజనుల సంక్షేమానికి కేటాయింపులు లేవనిఎస్సీ, ఎస్టీలకు గత ప్రభుత్వం దళిత బంధు కింద రూ. 10 లక్షల చొప్పున ఇస్తామనగా, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పిందనికానీ.. బడ్జెట్‌లో కనీసం ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి. నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదనీ. విద్యా. వైద్యం ప్రయివేటీకరణను అరికట్టాలంటే నిధులు కేటాయింపులు చేసి ప్రభుత్వ రంగంలో దీన్ని బలపరచాలని కానీ నిధులు నామ మాత్రంగా పెంచినట్టుగా చూయించారూ వాస్తవానికి విద్యా, వైద్యాన్ని ప్రయివేటీకరణ నుంచి అరికట్టడానికి అవి ఏమాత్రం సరిపోవని, నిధులు పెంచాలని అన్నారు విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగు పడడానికి, దళిత, గిరిజన, బలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య శ్రీశైలం స్వాతి యాదవ రెడ్డి కనకయ్య తదితరులు పాల్గొన్నారు .



# "ఈ బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్"

- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మరియు

నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేష్ యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌పై జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మరియు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేష్ యాదవ్ షాపూర్ నగర్ లోని భాస్కర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో ఘాటుగా స్పందించరు ఈ బడ్జెట్‌ను పూర్తిగా మోసపూరితమైనదిగా ఖండించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, "ఈ బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్డ తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్" అని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు అన్నీ అమలు కాలేదని, ఇది అంకెల గారడీ కాదు అంకెలను మార్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో పేదలు, రైతులు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పెంపుపై స్పష్టత ఇవ్వకపోవడం, ₹12,000 హామీపై సందిగ్ధత కొనసాగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మహిళలకు నెలకు ₹2500 ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం, 'తులం బంగారం' పేరుతో మోసం చేయడం జరిగిందని విమర్శించారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఆ హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. దళితులకు అంబేద్కర్ అభయ హస్తం కింద ₹12 లక్షల హామీని పూర్తిగా విస్మరించారని, ఆ పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయిం చకపోవడం ద్రోహమని మండిపడ్డారు. సోమేష్ యాదవ్ గారు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం ₹12,511 కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమని తెలిపారు. ప్రతి సంవత్సరం ₹20 వేల కోట్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఉద్యోగులు, పెన్షనర్లపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని, పీఆర్సీపై ప్రస్తావన లేక పోవడం, డీఏలు పెండింగ్‌లో ఉండటం, పెన్షనర్ల బకాయిలపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. నిరుద్యో గులకు ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇళ్ల నిర్మాణం వంటి అంశాలపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. హైదరాబాద్‌కు సరైన కేటాయింపులు చేయకపోవడం, తాగునీటి సమస్యపై ప్రస్తావన లేకపోవడం కూడా ఈ బడ్జెట్ వైఫల్యమేనని విమర్శించారు. మొత్తంగా ఈ బడ్జెట్ మహిళలు, రైతులు, యువత, బలహీన వర్గాలందరినీ మోసం చేసినదని, ఇది డొల్ల గోల్మాల్ బడ్జెట్ అని ఆయన స్పష్టం చేశారు. చివరగా ప్రజలను మోసం చేసే ఈ బడ్జెట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ గారు తెలిపారు. ఈ సమావేశంలో తాటి రవికుమార్ గారు ముకుందరావు గారు డేవిడ్ గారు మరియు వినయ్ గారు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నేతలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఆకుల సతీష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై ముఖ్యమైన చర్చలు జరిగాయి. ఈ భేటీలో ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక స్థాయిలో కార్యకర్తల చురుకుదనం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించ బడింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇకపై పార్టీ కోసం పూర్తి స్థాయిలో కృషి చేయాలనే సంకల్పంతో ఈ భేటీ నిర్వహించినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకత్వం నుండి తగిన మార్గదర్శకం, అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి గారితో చర్చించి, తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు సహకరించాలని రాష్ట్ర అధ్యక్షులను విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ బలాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, విషయాన్ని సానుకూలంగా పరిగణిస్తున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి గారితో చర్చించి, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలనుకునే ప్రతి కార్యకర్తకు అవకాశాలు కల్పించడం బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ భేటీతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమరాజ్, అరుణ్ రావు, సువాసిని శక్తి, కవితా రెడ్డి, హరీష్ నాయుడు, మాధవులు, లానా, రమేష్ వేముల, వేణు గౌడ్, కవిత, సుహాసిని, అరుణ్ రావు మురళి, నల్ల జై శంకర్ గౌడ్, అంకం సతీష్, పాండు, మురళి తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో రైతు ఉత్సవాలు





**- తాటి కోలు గ్రామంలో ప్రజా పాలన రైతు ఉత్సవాలు**

**- ఎడ్ల బండి పై సర్వంచు రైతులతో కలిసి రైతు వేదికకు వచ్చిన ఎమ్మెల్యే**

**దేవరకొండ నీలగిరి వార్త**

రైతు భరోసా నిధులు ద్వారా రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించడంతోపాటు రైతులకు అన్ని విధాల అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన - రైతు ఉత్సవాలలో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చే "రైతు భరోసా - యాసంగి పంట - 2026" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు . తాటి కోల్ సర్పంచ్ చలమల్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా గ్రామంలో వరస ఎడ్లబండ్లను కట్టి రైతులతో ఊరేగింపుగా రైతు వేదికకు చేరుకున్నారు. కానీ విని ఎరగని రీతిలో రైతులు ఆనందాలతో ఎడ్లబండిలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి బలపరుస్తూ ఎమ్మెల్యే దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు జేజేలు పలుకుతూ నృత్యాలతో గ్రామమంతా రైతు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి 2026 రైతులకు సిద్దిపేట జిల్లా నర్మేట నుండి రైతు భరోసా విడుదల చేసిందని తెలిపారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని రైతుల వెన్నంటి ఉండి రైతులను రాజులను చేయడమే ప్రధాన ధ్యేయమని తెలిపారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది అన్నదాతలకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తున్నట్లు రైతులను బతకాలన్న ముఖ్యమంత్రి రేవంత్న్న సంకల్పంతో మూడు విడతల్లో 9000 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించి రైతులకు భరోసా బాసటగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుపాకుల సురేష్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్తులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ఉద్యమ నామ సంవత్సరం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఇది ఉద్యమనామ సంవత్సరం అని ఈ ఏడాదంతా ప్రజా సమస్యల పైన సిపిఐ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిం చేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 10వ తేదీ వరకు గడపగడపకు సిపిఐ పేరుతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సిపిఐ కార్యకర్తలు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ముఖ్యంగా స్థానిక సమస్యలపై దృష్టి సాగించాలని పంటలు ఎండిపోకుండా రైతులకు నీరు అందేలా అధికారులతో మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించాలని ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీల అమలుకై ప్రజలను సమీకరించి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇప్పించాలని అన్నారు. కొత్త గా రెండు లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తామని, మరో రెండు లక్షల మందికి పెన్షన్లు అందిస్తామని ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, అర్హులైన వారికి ఆ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సిపిఐ పార్టీ కార్యకర్తలు వారదుల్లా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.**

ఇటీవల శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశా నిరాశల మధ్య ఉన్నదని కొన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టడం హర్షించదగ్గ పరిణామమే అయినప్పటికీ అనేక పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ముఖ్యంగా జనాభాలో అధిక శాతం ఉన్న బీసీల



సంక్షేమం కోసం కేవలం 12 వేల కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమని అన్నారు. మే నెల మొత్తం కూడా క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకు జరిగే రాజకీయ శిక్ష తరగతుల్లో పాల్గొని పోరాట పటిమను చాటి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు . జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కార్యకలాపాలు నివేదికను భవిష్యత్తు కార్యక్రమాలను ప్రవేశపెట్టారు సమావేశానికి కంబాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు, మేకల శ్రీనివాస రావు, యల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, బత్తినేని హనుమంతరావు, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి పాల్గొన్నారు.


# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన

## - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 251 మందికి గాను 92,61000/- రూపాయల విలువ గల చెక్కులను స్వయంగా లబ్దిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి - షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కొండమల్లేపల్లి మండలం మొత్తం -11 చెక్కులు గాను 1101276/- రూపాయలు. చింతపల్లి మండలం మొత్తం - 25చెక్కులకు గాను 2502900/- రూపాయలు. చందంపేట మండలం మొత్తం 43 చెక్కులకు గాను 4304988/- రూపాయలు. డిండి మండలం మొత్తం - 20 చెక్కులకు గాను 2002320 /- రూపాయలు. మొత్తం 99 చెక్కులకు గాను 9911484/- రూపాయల విలువ గల చెక్కులను అబ్దిదారులకు పంపిణి చేశారు.

ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ముఖ్య మంత్రి సహాయనిధి కింద మంజూరు అయిన 3526 చెక్కులను గాను దాదాపు 16కోట్ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. అలాగే 293మందికి ఎల్ఓసి ద్వారా దాదాపు 9కోట్ల రూపాయలతో మెరుగైన వైద్యం అందించాం. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో సీఎం సహాయనిధి ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా సహాయం చేయడం కోసం ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2వ తేదీ 2026 నుంచి రాష్ట్రంలో సామాజిక



అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్య తరగతి, ధనిక అని తేడా లేకుండా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా అందించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనుంది. బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి 3 రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగిజావ అందించడం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**- కౌన్సిలర్ షాబుద్దీన్.....**

**- నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్....**



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 22**

మునగాల:యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్ అన్నారు. ఆదివారం మాతా నగర్ 27వ వార్డు యూత్ ప్రెసిడెంట్‌గా షేక్ సైదాను నియమించారు. కౌన్సిలర్ షాబుద్దీన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అజీమ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను గడప,గడపకు తీసుకు వెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సైదాకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జమాల్, హరిఫ్, కాశీం, మున్నా, బాబ్బు,రహీం, సాయి, శ్రీను,జలాల్, ఉమార్, హనీఫ్,ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో నల్ల బెల్లం భారీగా పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గంలో, బి. సంతోష్, అసిస్టెంట్ కమిషనర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), నల్గొండ ఆదేశాల మేరకు, ఎ. కిషన్, ఏఈఎస్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) పర్యవేక్షణలో ఆదివారం తెల్లవారుజామున దేవరకొండ మండలం పడమటి పల్లి క్రాస్ రోడ్ సమీపంలో రైడ్ దాడుల వాచ్ నిర్వహించగా,నల్ల బెల్లం అక్రమ రవాణా మరియు నిల్వలకు సంబంధించిన 2 కేసులు గుర్తించబడినది. ఈ చర్యలో మొత్తం ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయగా, 1800 కేజీల నల్ల బెల్లం, 70 కేజీల అలమ్, 10 లీటర్ల నాటు సారా 3 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన సరుకులు మరియు వాహనాల మొత్తం విలువ సుమారు రూ. 10 లక్షలు. ఈ దాడిలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. కేసు పత్రాలు స్వాధీనం చేసిన వస్తువులను ఎస్‌హెచ్ఓ, ఎక్సైజ్ స్టేషన్, దేవరకొండకు అప్పగించారు.



# ఈనెల 24న వాహనాల బహిరంగ వేలం పాట

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎక్సైజ్ అండ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 24న దేవరకొండ పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ ప్రక్కన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద వేలం నిర్వహించినట్లు సి ఐ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం 10 గంటల లోపు వేలు ద్విచక్ర వాహనాలకు 10 వేలు, ఫోర్ వీలర్స్ కు 30, వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని వాహనం దక్కని వారికి డిపాజిట్ తిరిగి వాపస్ ఇవ్వబడునని తెలిపారు.

# పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మౌనిక కు ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన చిలివేరు దుర్గ ప్రసాద్ ఇటీవల మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి యజమాని మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి పట్టణ పద్మశాలి మహిళలు ముందుకు వచ్చారు. ఆదివారం పలువురు పద్మశాలి మహిళలు అందించిన ఆర్థిక సహాయాన్ని పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో దుర్గ ప్రసాద్ సతీమణి మౌనికకు అందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, పట్టణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి ,గుర్రం విజయలక్ష్మి, పగిడిమర్రి జానకి, చిలువేరు మధులత, లు ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ దుర్గాప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే వాళ్ళు తన ఫోన్ పే ద్వారా కానీ నేరుగా కానీ అందించవచ్చని తెలిపారు.




# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సాముల రాంరెడ్డి ఘన విజయం

**- హక్కుల పరిరక్షణ,సంక్షేమానికి పట్టం**

**- హుజూర్ నగర్ లో సంబురాలు.**

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**





జనవరి నెల 30వ,తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మునుపెన్నడు లేని విధంగా మొదటిసారిగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి ఘన విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులలో ఉత్కంఠ నెలకొన్న ఈ ఎన్నికల్లో గట్టి పోటీని తట్టుకుని సాముల రాంరెడ్డి విజేతగా నిలవడం విశేషం. న్యాయవాదుల విశ్వాసం,న్యాయ వృత్తిపట్ల నిబద్ధత, సమస్యలపై స్పష్టమైన అవగాహన అంశాలే రామిరెడ్డి విజయానికి ప్రధానమని న్యాయవాద వర్గాలు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ఆసాంతం ఆసక్తికరంగా సాగగా ఫలితాల ప్రకటన తర్వాత న్యాయవాద వర్గాలలో సంబురాలు వెల్లివిరిశాయి. పలువురు శుభాకాంక్షలు తెలపటం, అనుచర వర్గం ఆనందంలో మునిగిపోయారు. రామిరెడ్డి గెలుపు కేవలం వ్యక్తిగత విజయమే కాక న్యాయవాదుల ఆశయాలకు గెలుపుగా భావించారు. సాముల రాంరెడ్డి ఎన్నికల సమయంలో న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు,యువ న్యాయవాదుల సమస్యల పరిష్కారం, వృత్తి గౌరవం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. ఇదే విషయం రామిరెడ్డికి విస్తృత మద్దతును తెచ్చిపెట్టిందని చెబుతున్నారు సహచరులు. కొత్తగా వృత్తిలోకి వస్తున్న యువ న్యాయవాదులకు అండగా నిలుస్తానన్న హామీ,కోర్టు పరిసరాల్లో ఎదురయ్యే సమస్యలపై స్పందిస్తానన్న భరోసా ఆయనకు ప్రత్యేక ఆదరణ తెచ్చాయి. ఈ సందర్భంగా సాముల రాంరెడ్డి స్పందిస్తూ తన విజయాన్ని రాష్ట్రం లోని న్యాయవాదులందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి న్యాయవాదికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల హక్కుల పరిరక్షణ,సంక్షేమ కార్యక్రమాల విస్తరణ, యువ న్యాయవాదులకు ప్రోత్సాహం, వృత్తి గౌరవ పరిరక్షణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని రామిరెడ్డి స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమండలఅధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 22

మునగాల:మండలపరిధిలోని తాడువాయి తండా గ్రామాలో ఆదివారం జరిగిన వార్డు నెంబర్ మాలావత్ మహేష్ వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఈకార్యక్రమంలో సోమపంగు గోపి, సీతయ్య, వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గరికపాటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బహుజన నాయకుడు రాయిరాల సుమన్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 22



మునగాల: గరికపాటి నరసింహారావు మధ్యాహ్నం భోజన పథకంపై అవమానకర వ్యాకలు తీవ్రంగా ఖండించిన బహుజన నాయకుడు రాయిరాల సుమన్ మౌర్య, ఆదివారం పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,పిల్లలు భోజనం కోసమే పాఠశాలకు వస్తున్నారు అనే గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు అవమానకర, బాధ్యతరహితపు వివక్షపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు, కోట్లాది పేద అణగారిన వర్గాల విద్యార్థుల గౌరవాన్ని అవమానించేలా ఉన్నాయని అన్నారు, ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై దృష్టి పెట్టలేడు మొదట భోజనం తర్వాతే విద్య అనే వాస్తవాన్ని ఎవరు నిరాకరించలేరు అనే వాస్తవాన్ని గ్రహించలేక సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులు ఈవిధంగాబాధ్యత రహితంగామాట్లాడటం దురదృష్టకరం అన్నారు,గరికపాటి నరసింహారావు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయనకు ప్రధానం చేసిన రాష్ట్ర జాతీయ పురస్కారాలను వెంటనే రద్దు చేయాలి అని అన్నారు.

## ఆకుపాముల గ్రామంలోజలజీవన్ మిషన్ జలమహోత్సవవేడుక

- ప్రతిఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

- నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తు తరాలకు సురక్షితం

- గ్రామసర్పంచ్ విలాసకవి వసుంధర రమేష్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 22

మునగాల: నీటినిపొదుపుగా వాడుకొని కాపాడుకుంటే భవిష్యత్ తరాలకు సురక్షితం అని సర్పంచ్ విలాస కవి వసుంధర రమేష్ అన్నారు, ఆదివారం ప్రజాప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జలదినోత్సవం కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో జలమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా మిషన్ భగీరథ ఈ.ఈ.శ్రీనివాస్ మాట్లాడుతూ,నీటిని పొదుపుగా వాడుకుంటే భావితరాలను రక్షించుకుందాం, ట్యాప్ మూసి ఉంచటం వలన నీరువృథా కాకుండా ఉంటుంది, ప్రతిఇంటిలో ఇంకుడుగుంతలుఏర్పాటుచేసుకోవాలనిఅనిఅన్నారు,ఈకార్యక్రమంలో డి.ఈ. దేవాబిక్షం,ఎ ంపీడీవో రమేష్ దీన్ దయాళ్,ఏ.ఈ. అరుణ్ కుమార్, ఎం.పీ.ఓ. నరేష్, నరసింహపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, కోదండరాంపురం సర్పంచ్ బొబ్బిలి లావణ్య వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ కేశగాని నాగేశ్వరరావు, వార్డ్ సభ్యులు విలాస కవిరమేష్, భద్రయ్య,ధనలక్ష్మి లక్ష్మయ్య,రేణుక,ప్రియాంక గోపరాజు, మాజీ ఎంపీటీసీ జిల్లా పల్లి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మహిళాసంఘాలసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.








# సూర్యాపేట పట్టణ కమిటీ ఎన్నికలపై పదిమంది సభ్యులతో కమిటీ

## పట్టణ కమిటీ నుండి ఐదుగురికి అవకాశం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. మార్చి నెల 23న నామినేషన్లు స్వీకరిస్తామని ఐదుగురు సభ్యులు తోకూడిన కమిటీ నిర్ణయం చేయడంతో పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య అభ్యంతరం తెలిపారు. ఆదివారంనాడు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు సమక్షంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుని ప్రమేయం లేకుండా ఎన్నికల నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని అడిగారు... ఆర్యవైశ్య మహాసభ నియమాలకు విరుద్ధంగా ఐదుగురు సభ్యులు ప్రవర్తించారని , పట్టణ అధ్యక్షులకు సమాచారం లేకుండా ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని చెప్పారు. సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని అన్నారు. సభ్యత పుస్తకాలు పూర్తి చేయకుండానే ఎన్నికల నిర్వహణ చేయడం వలన ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. సభ్యత్వాల వివరాలు ప్రకటించాలని, ఓటరు జాబితా ముందుగానే ప్రకటించాలని అన్నారు. ఈ సందర్భంగా అందరి అభిప్రాయాలు విన్న తరువాత జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ చాలా వరకు జిల్లాలోని మండలాలలో ఎన్నికలు జరగడంలేదని గత 30 సంవత్సరాల నుంచి కూడా కొన్ని మండలాలలో ఎన్నికలు జరగడంలేదని , కాబట్టి ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో కూడా ఎన్నికల నిర్వహణ గురించి గతంలోనే పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్యకు తెలియజేయడం జరిగిందని, అయినప్పటికీ వారినుండి స్పందన లేదని , తప్పని సరిగా పట్టణ కమిటికి ఎన్నికల జరపాలని, కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి మంచాల రంగయ్యకు కూడా తెలియజేయడం జరిగిందని



అన్నారు.. ఎన్నికల విషయంలో అధ్యక్షులు ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం వలన ఐదుగురు సభ్యులు సమావేశమై ఎన్నికల నిర్వహణను ప్రకటించిందని అన్నారు. అయితే పట్టణ అధ్యక్షులు అభ్యంతరం చెప్పడం వలన పట్టణ కమిటీ నుంచి ఐదుగురు గతంలోని ఐదుగురు సభ్యులు కలిసి చర్చించి ఎన్నికలకు పోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘము చాలా చైతన్యంగా ఉండాలని ఏదైనా ఆర్యవైశ్యులకు సమస్యలు వచ్చినప్పుడు , సంఘంలో పరిష్కారం కావడం లేకపోవడం వలన బయట వ్యక్తుల దగ్గరికు పోవడం జరుగుతుందని, ఇటువంటివి జరగకుండా సంఘం బలోపేతం కావాలని అన్నారు. పట్టణ కమిటీ అధ్యక్షులు మంచాల రంగయ్య కార్యదర్శి కలకోట లక్ష్మయ్య, ట్రెజరర్ దేవరశెట్టి సత్యనారాయణ , నాయకులు రాచకొండ శ్రీనివాస్, మీలా వంశి, వెంపటి పురుషోత్తం, బెలిదె శ్రీనివాసులు, కుక్కడపు శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్ లు తమ అభిప్రాయాలు తెలిపారు.

# అమెరికా అడుగులకు మడుగులో తున్న మోడీ. జాన్ వెస్లీ

## - ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులు. జూలకంటి.

నీలగిరివార్త / మార్చి 22/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సామ్రాజ్యవాది అయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేడు ఇరాన్ దేశంపై జరిగే యుద్ధాన్ని ఆపాలంటూ భారత ప్రధాని మోడీ పార్లమెంటులో తీర్మానం కూడా ప్రవేశపెట్టకుండా ఆయన అడుగులకు అడుగుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. నల్లగొండ జిల్లా సిపిఎం సమావేశం మిర్యాలగూడలో రాష్ట్రయి కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ మారణ కాండ వల్ల ఆయిల్ సంక్షోభం, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు కోలుకోలేని స్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి వ్యతిరేకించిన ట్రంప్ తన ఆధిపత్య ధోరణి మానుకోవడం లేదని అ న్నారు. ఇదెలా ఉండగా భారత ప్రధాని మోదీ వెనిజులా దేశ పర్యటనకు వెళ్లి అక్కడ అమెరికా జరుపుతున్న యుద్ధాన్ని ఖండించలేదని ఇది శాంతికి భంగం కలుగుతుందని వారు తెలిపారు. దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే విధంగా మోడీ వ్యవహారం ఉన్నది అన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంపర్తి చి,దాన్ని 200 రోజులు ఉపాధి కల్పించాల్సి ఉండగా 120 రోజులకు తగ్గించిందన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కులను బాగా చేయు విధంగా నాలుగు కార్మిక కోర్టులుగా పెట్టి వారిలో అభద్రత కల్పించారు అని అన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరిస్తూ భూములను కార్పొరేట్ శక్తులకు అమ్మి కోట్లు కూడబెట్టుకుంటున్నారని అడవిలోనించే గిరిజనులకు అండగా ఉంటున్న మావోయిస్టులను అంతమొందించే విధంగా వారిని ఏరివేత కార్యక్రమం చేపట్టడం అన్నారు. రాజ్యాంగంలోని లౌకిక పదాన్ని అదేవిధంగా పదాన్ని తొలగి తొలగించనున్నట్లు ఇదిభారత దేశ సార్వభౌమత్వానికి గొడ్డలి పెట్టు



వంటిదన్నారు. తమ పార్టీ లౌకిక శక్తులను కూడగట్టుకుని బిజెపిని వ్యతిరేకంగా సిపిఎం పోరాడనందుకు తెలిపారు. సమావేశాల్లో పాల్గొన్నా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రం లో ఉన్న పాలకులు ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని దీన్ని ఏమాత్రం సహించ బోమని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తా మన్నారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఉందని పేదలకు ఇచ్చిన వాగ్దానాలు చేయటం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు జరిగినప్పుడే అన్నా రు. నల్లగొండ జిల్లా ఉద్యమాల జిల్లా అని భూస్వాగులకు అ నేకు ఉద్యమలు జరిపి ప్రజాదరణ పొందిన జిల్లా అని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నా రీ ఐలయ్య, చిన్న పాప లక్ష్మీనారాయణ పాలడుగు నాగార్జున, వీరపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


# మహిళా శక్తి మిషన్. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పం

## - మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం

## - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్







దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలంలోని గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తూ ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు మహిళల కోసం వివో భవనం నిర్మించి వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.డిండి మండలంలోని సోమ్లా తండా, కామేపల్లి గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 10. 00లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ డిండి మండలంలోని ఎర్రారం, టీ. గౌరారం, ఖానాపూర్, పెద్ద తండా, చెరుకు పల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.డిండి మండలంలోని టీ. గౌరారం, ఖానాపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టీ. గౌరారం గ్రామంలో హై స్కూల్ ప్రహారీ గోడ,ఆహార ధాన్య నిల్వ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఉపాధి హామీ పథకం ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ సమాఖ్య వివో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈ వివో భవనం ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు.నిర్ణీత కాల పరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దశలవారీగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనుంది. బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి 3 రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగిజావ అందించడం. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఇకపై కొత్తగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించడం. విద్యార్థుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యల్లో ఇదొక సరికొత్త అధ్యాయానికి నాంది.ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశాదీపం. అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్భాటాలకు పోకుండా ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తున్నాం తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలను నిజం చేసే సంకల్పపత్రమే ఈ బడ్జెట్. పేదవాడి కన్నీరు తుడిచిన నాడే నిజమైన అభివృద్ధి అన్న మహాత్మాగాంధీ మాటలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఒక నందరవైన, నంనంవన్నవైన, ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించే బ్లూ ప్రింట్ ఈ బడ్జెట్.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దయతో ప్రచురణ

## - మీరు జీవకోటికి ప్రాణాధారం పొదుపు చేద్దాం భావితరాల కోసం

## - రతన్ సింగ్ ఠాకూర్, కోడిమాల శ్రీనివాసరావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

34వ "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిమాల శ్రీనివాసరావు మరియు ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యత పై ప్రజలకు వివరిస్తూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరమును "నీరు లింగ సమానత్వం," నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని , నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వము మరియు ఐక్యత పెరుగుతాయని ,నీరు జీవకోటికి ప్రాణాధారం నీరు లేనిదే జీవం లేదు మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3 నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97% అంతా సాగుకు, త్రాగుటకు ఉపయోగకరము కానీ నీరని ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్ష బొట్టును సంరక్షించాలని, అలాగే వృధాను అరికట్ట అరికట్టాలని. జలమే సకల ప్రాణులకు జీవాధారం అని లేకుంటే మానవ మనుగడ ఊహించలేం కావున




ప్రతి ఒక్కరం జల సంరక్షణ కోసం పునరంకితం కావాలని కోడిమాల శ్రీనివాసరావు రతన్ సింగ్ ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవి శ్రీ ప్రసాద్, నీరజ్,రుత్విక్, విష్ణు, రోహిత్ ,అర్జున్ కార్తికేయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో పాఠశాలలో ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రవేట్ విద్యా సంస్థల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాదించాలని కోరారు. విద్యా సంవత్సరం ఇంకా పూర్తి కాకముందే. జిల్లాలో కొన్ని ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేపడతున్నట్లు పేర్కొన్నారు. పీజుల నియంత్రణను అరికట్టాలని కోరారు. సీజుల వివరాలు పాఠశాల ముందుర బోర్డు ను ఏర్పాటు చేయాలని కోరారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల పై పార్టీ అధ్వర్యంలో ప్రత్యేక పోరుబాట జీవట్టనున్నట్లు తెలిపారు..పాఠశాలల తీరు పై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారికి పిర్యాదు. చేయనున్నట్లు తెలిపారు. వెంటనే ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు...

# దీశ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రి మహోత్సవంలో నాలుగో రోజు

## - లక్ష గులాబీ పూలతో లక్ష్మీ పుష్పార్చన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహెత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు కార్యక్రమాలలో ఆదివారం భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జప హోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పులతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు లక్షపుష్పార్చన కార్యక్రమానికి కరీంనగర్ వాస్తవ్యులు, మైనింగ్ వ్యాపారవేత్తలు డావ శ్రీనివాస్- బాల జననీ దంపతులు వ్యవహరించారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు సుదూర ప్రాంతాల నుండి ఆలయమునకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు సత్వర దర్శన ఏర్పాట్లు దేవాలయ చైర్మన్ డావ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్నలు పర్యవేక్షించారు.



# గంగదేవిపల్లి గ్రామాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా మార్చడంలో

## - కీ శే కూసం రాజమౌళి కీలక పాత్ర పోషించారు.

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కీ శే కూసం రాజమౌళి ని ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలి గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీ శే కూసం రాజమౌళి సంతాప సభలో మంత్రి సీతక్క తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ ఆదర్శ గ్రామంగా పేరుగాంచిన గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీ శే కూసం రాజమౌళి సంతాప సభలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజమౌళి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాదేవి పల్లి గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, గంగదేవిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో రాజమౌళి పాత్ర విశేషమని కొనియాడారు. గ్రామాన్ని ప్రపంచ స్థాయిలో తీసుకువెళ్లడంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.వారి ఆలోచనలతో దేశ విదేశాల నుండి వచ్చి గ్రామాన్ని సందర్శించారని అన్నారు.అలాగే గ్రామంలో పరిశుభ్రత, తాగునీటి నిర్వహణ, చెట్ల పెంపకం, సంపూర్ణ మద్యనిషేధం, విద్యాభివృద్ధి వంటి అంశాలలో కమిటీలను ఏర్పాటు చేసి




ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. రాజమౌళి గారి మరణం గ్రామానికి తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదాం అన్నారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలలో బాలవికాస ఆధ్వర్యంలో కీ శే కూసం రాజమౌళి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ లాబ్ ను వారు ప్రారంభించారు.రాజమౌళి సేవలు చిరస్మరణీయం అన్నారు. వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు భావితరాలకు గుర్తుండేలా చూడాలని అన్నారు.

# గొడవలను ప్రోత్సహిస్తే సహించేది లేదు :బిజెపి

## - పార్టీలు మారే వారికి మా నాయకులను విమర్శించే స్థాయి లేదు...

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 21:**

చండూరు మున్సిపాలిటీలో గొడవలను ప్రోత్సహిస్తే సహించేది లేదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం అన్నారు. ఆదివారం చండూరులోని గెస్ట్ హౌస్ లో పార్టీ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మీడియాతో మాట్లాడారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఒక్క వార్డులో మాత్రమే డిపాజిట్ దక్కిందని కాంగ్రెస్ నాయకులు చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ పొత్తు పెట్టుకొని 7 సీట్లను గెలుచుకుంటే, బిజెపి పార్టీ మాత్రం ఎలాంటి పొత్తులు లేకుండా 4 సీట్లలో 2 వ స్థానంలో ఉన్నదని గత పార్లమెంట్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎలాంటి డబ్బులకు , మద్యానికి లొంగకుండా బిజెపికి అత్యధిక ఓట్లు వేశారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గొడవలని ప్రోత్సహిస్తున్నారని కావాలని పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తలపై దాడి చేసారన్నారు. ఈ గొడవను జాతరలో జరిగినదని మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదన్నారు. చండూరు మునిపాలిటీలో బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడ్డారని అన్నారు. మా బిజెపి నాయకులు డా॥గంగిడి మనోహర్ రెడ్డి, డా॥ నాగం వర్షిత్ రెడ్డిని విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని రోజుకు ఒక పార్టీ మారే మీరూ మా నాయకులను విమర్శిస్తే ఇక్కడ ఎవరు ఊరుకోరని అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కంటి ఆపరేషన్లో మొదటగా కాంగ్రెస్ నాయకులు చికిత్స చేసుకొని చూస్తే సిసి కెమెరాలలో నిజాలు ఏంటో తెలుస్తా యన్నారు.పట్టణ మాజీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి మాట్లాడుతూ.. చండూరులో గత వారం రోజుల క్రితం జరిగిన గొడవలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు 4 గురు మాత్రమే ఉన్నారని చెబుతున్నారని మరి దీ=ూ పార్టీ వారు 12 మంది అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. పక్కా పథకం ప్రకారమే మద్యం సేవించి బిజెపి కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్నారు. బిజెపి కార్యకర్తలు "టీ" తాగడానికి వచ్చి కూర్చుంటే కాంగ్రెస్ పార్టీ వారు 20 మందికి పైగా వచ్చి దాడి చేసారని అన్నారు. అసలు చండూర్ పట్టణంలో



ఇసుక మాఫియాకు మూల కారణం కాంగ్రెస్ నాయకులని అన్నారు.అల్లరి మూకలను ప్రోత్సహించి గొడవలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నమ్మి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, అనవసరపు గొడవలపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు బొడ ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తున్నామని, జరిగిన గొడవకు సూత్రధారులు ఎవరో తేల్చాలన్నారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ నాయకులు దొటి కిరణ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేశారనే కక్షతో నాపై దాడి చేయడం అన్యాయమన్నారు.ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహా, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, బూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు వరికుప్పల గిరి , యువ మోర్చా నాయకులు పేర్ల గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్ , బీజేవైఎం మునుగోడు అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి, పట్టణ నాయకులు తడకమల్ల శ్రీధర్, సామ వెంకట్ రెడ్డి, దోటి శివ , బూతరాజు వేణు , వేముల పవన్ , నవీన్ , నరేష్ ,గణేష్ ,సాయి ,శ్రవణ్,రామకృష్ణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వంగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

## - అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే :-జారె

**అన్నపురెడ్డిపల్లి, మార్చ్22, నిలగిరి వార్త న్యూస్:-**



అశ్వారావుపేట నియోజకవర్గంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రేపటి నుంచి లబ్ధి చేకూరుతున్నదని ఎమ్మెల్యే జారె ఆదినా రాయణ తెలిపారు, ఈ పథకం ద్వారా నియోజకవర్గంలో మొత్తం 45,456 మంది రైతులు లబ్ధి పొందుతూ సుమారు రూ. 25.39 కోట్లు ఆర్థిక సహాయం అందుతున్నదని పేర్కొన్నారు రేపటి నుంచి మూడు విడతల్లో ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయనుందని పేర్కొన్నారు,ఈ సందర్భంగామండలాల వారీగా లబ్ధిదారుల వివరాలను తెలియజేసారు,అన్నపురెడ్డిపల్లి మండలంలో 4,838 మంది రైతులకు రూ. 2.63 కోట్లు అశ్వారావుపేట మండలంలో 12,950 మంది రైతులకు రూ. 7.34 కోట్లుచంద్రుగొండ మండలంలో 6,067 మంది రైతులకు రూ. 3.26 కోట్లుదమ్మపేట మండలంలో 11,272 మంది రైతులకు రూ. 6.31 కోట్లుములకలపల్లి మండలంలో 10,329 మంది రైతులకు రూ. 5.86 కోట్లుఅందనున్నాయని వివరించారు,రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతు ప్రభుత్వంగా నిలిచిందన్నారు అశ్వారావుపేట నియోజకవర్గంలోని రైతులందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు....

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సైకిల్ యాత్ర స్వామికి సన్మానం

**దండేపల్లి మార్చ్-22 నీలగిరి వార్త**

జగిత్యాల జిల్లా బుగ్గరం మండలకేంద్రనికి చెందిన ఆగత్య అఘోరా స్వామి కాశి ప్రయోగరాజ్ కేదారినాథ్ కు ఆదివారం ఉదయం సైకిల్ యాత్ర మొదలు పెట్టి మధ్యాహ్నం 12,గంటలకు దండేపల్లి మండలం మ్యాదరిపేట కు చేరుకోగా స్థానిక శ్రీభక్తంజనేయస్వామి దేవాలయం వద్దకు చేరుకోగా గురుస్వామి అరుణ్ కుర్సెంగ ఆధ్వర్యంలో యాత్ర స్వామి ఆశీస్సులు అందుకున్న మ్యాదరిపేట హనుమాన్ స్వాములు అనంతరం శాలువాతో సన్మానించిన తేనెటి విందులో చేశారు ఈకార్యక్రమంలో హనుమాన్ స్వాములు మానస ఉయిక శ్రీకాంత్ భాస్కర్ వెంకటేష్ కిరణ్ పాల్గొన్నారు



# సమస్య పరిష్కారానికై బహిరంగ సభ కు ముఖ్య అతిథిగా మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నీలగిరి వార్త మార్చి 22**

చలో ఆంధ్రప్రదేశ్ ఈనెల 25వ తారీకు ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ మహానగరంలో చర్మకారుల సమస్యల పరిష్కారానికై జరుగుతున్నటువంటి బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా మద్దిశేట్టి ని ఆహ్వానించిన చర్మకారుల సంఘం నాయకులు స్మాల్మీడియం ఇండస్ట్రియల్ వర్కర్స్ బోర్డ్ ఎమ్మెస్.సెమీ నేషనల్ డైరెక్టర్ అయినటువంటి మద్దిశెట్టినీ విజయవాడలో వర్కర్స్ కు సంబంధించిన మీటింగు కి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆదివారం వారి ఇంటిదగ్గర ఆహ్వానించారు.



# ఉగాది నంది పురస్కారం అందుకున్న ప్రముఖ కోలాటం మాస్టర్ తోకల రమేష్

**నీలగిరి వార్త మార్చి 22, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం లోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ కోలాట మాస్టర్, కవి, గాయకుడు మరియు ఐటీసీ ఉద్యోగి. శ్రీ తోకల రమేష్ ఈరోజు ఖమ్మంలోని రాముల వారి ఆలయ ప్రాంగణంలోని రామగిరి ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా నిర్వహించిన ఉగాది స్వర్ణ నంది పురస్కారాల వేడుకలో ప్రతిష్టాత్మక "స్వర్ణ నంది ఉగాది పురస్కారం" అందుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖ దర్శకులు, రచయిత, నటులు, ఎన్. కాంతేశ్వరరావు సినీ రచయిత కోమాకుల సీతారాములు ఉత్తమ కవిరత్న తోటమళ్ళ సురేష్ బాబు ఈటీవీ పాడుతా తీయగా న్యాయ నిర్ణేత రాజబాబు ఆయనను సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వర్ణ నంది జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ , స్వయంకృషితో ఎదిగిన రమేష్ ఈరోజు తన రచనలు, జానపద కోలాటం ద్వారా సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, ఐటీసీ ఉద్యోగిగా సామాజిక సేవలను అందిస్తూ, ప్రముఖ జానపద కోలాటం మాస్టర్ గా గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తోకల రమేష్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నా గురువులకు, ఐటీసీ వారికి అంకితం. నా గ్రామం, నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. ఇకముందు కూడా కళా, సాహిత్య, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని సంకల్పిస్తున్నాను" అని తెలిపారు. స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకోవడం ద్వారా తోకల రమేష్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు, తోటి ఉద్యోగులు ఆకాంక్షించారు.





# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## - ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ మరియు 48 మంది లబ్ధిదారులకు 16 లక్షల 36 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1071 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 56 లక్షల 21వేల 724 రూ లను పంపిణీ చేసామన్నారు. కళ్యాణ లక్ష్మ షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వ



నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.

# ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన వరం నీరు దాన్ని కాపాడటం మనందరి ధర్మం

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత,భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని.మానవ మనుగడకు నీరు అనేది ప్రాణాధారణం నీటిని పొదుపుగా వినియోగించుకోవాలనిప్రతి ఇంటిలో నీటి సంరక్షణపై అవగాహన పెంచితేనే సమాజం మొత్తం నీటి సంక్షోభాన్ని అధిగమించగలం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో అంతర్జాతీయ జల దినోత్సవం లో పాల్గొన్న శ్రీమతి రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ,పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమ కొండ జిల్లాఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క , కలెక్టర్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు గ్రామ బొడ్రాయి నుండి గ్రామపంచాయతీ వరకు భారీ ర్యాలీతో అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవాన్ని నేడు జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ద్వారా పంపిణీ చేస్తున్న శుద్ధ నీరు, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి వినియోగించే నీరు గురించి అధికారులు డెమో ప్రదర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోకపోతే రానున్న రోజుల్లో మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకున్నప్పుడే భావి తరాలకు నీటి ఇబ్బందులు ఏర్పడవని పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడిగా నీటిని వృధాచేయడం వల్ల నీటిని కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. చెట్లు పెంచని పక్షంలో రానున్న రోజుల్లో గాలిని సైతం కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలకు సమీపంలోని చెరువులను కాపాడుతూనే అడవులను కాపాడుకోవాలని, సూచించారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. వాటర్ ప్లాంట్ల పై ఆధారపడకుండా గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన నీరు వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పంటలకు



అధిక రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నారని, వాటి వినియోగాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు వినియోగం పెరగడంతో క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవనానికి మూలాధారమైన పంచభూతాలైన గాలి నీరు నిప్పు ఆకాశము భూమిని ఇంత పరిశుభ్రంగా ఉంచితే మనతోపాటు భవిష్యత్ తరాలకు అంతా మేలు కలుగుతుందన్నారు. రాబోయే తరాలకు పర్యావరణం పంచభూతాలను పరిరక్షించుకోవాల్సిన ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు.విలువైన నీరును వృధా చేయవద్దని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. నీటిని పొదుపుగా వాడుతూ భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రస్తుతం నీటి వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, నీటి వృథాను తగ్గించడం, చెరువులు, కుంటలు, కాలువలను పరిరక్షించడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇచ్చి శుద్ధమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లోనూ గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి అన్ని రంగాల్లో కుమ్మరులు రాణించాలి

- డాక్టర్ ఆకారపు రాజగోపాల్.
- రంగశాయిపేటలో ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కుమ్మరులు ఆర్థికంగా రాజకీయంంగా ఎదగాలని, అన్ని రంగాల్లో కుమ్మరులు రాణించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆకారపు రాజగోపాల్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగశాయి పేటలో శ్రీ శాలివాహన(కుమ్మరి) డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సంఘం భవనంలో ఆదివారం శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆకారపు రాజగోపాల్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి రవి కందికొండ మోహన్ తో కలిసి శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజ గోపాల్ మాట్లాడుతూ దేశానికి పరిపా లించిన చక్రవర్తుల్లో శాలివాహన చక్రవర్తి పాత్ర ప్రాధాన్యత సంతరించుకుందని, శాలివాహన శకంతో శక పురుషుడిగా శాలివాహన చక్రవర్తి చరిత్ర పుటల్లో నిలిచారాని అన్నారు. శాలివాహన చక్రవర్తి ధైర్యసాహసాలు, ప్రజల పట్ల నిబద్ధత, న్యాయపాలన నేటి తరానికి ఆదర్శమని అన్నారు. సమాజ అభివృద్ధికి ఐక్యత ఎంతో



అవసరమని, ముఖ్యంగా యువత అన్ని రంగాలలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుమ్మరి సమాజం తమ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ ఆధునిక రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం డా. రాజగోపాల్ ను సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఆవునూరి కుమారస్వామి, కార్యవర్గ, సర్వ సభ్యులు ఆవునూరి మల్లేశం, ఆవునూరి రాజ్ కుమార్, సముద్రాల రాజు, ప్రకాష్, కందికొండ ముఖేష్, కొన్నే మల్లేశం కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా విజయవంతంగా భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత

## - ఉద్యోగార్థులకు నియామక పత్రాలు అందజేత






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్శి రాముల కళ్యాణ మండపంలో జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాను టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జాబ్ మేళాకు కామారెడ్డి, బిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, బీబీపెట్, పాల్వంచ, రామారెడ్డి మండలాలతో పాటు సమీప ప్రాంతాల నుంచి భారీగా యువత ఇంటర్వ్యూకు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. 50 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరు కాగా, 3500 మంది నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు. ఇందులో టెక్నీకల్, నాన్ టెక్నీకల్, ఐటి, ఫార్మ, మెడికల్, బ్యాంకింగ్, వెల్ఫేర్, రియల్ ఎస్టేట్ తదితర రంగాల నుంచి కంపెనీలకు సంబందించిన వాటికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ఎంపికైనా 325 నిరుద్యోగ యువతకు నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సబ్బని కృష్ణహరి, నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమిది,మహేష్, తాటి ప్రసాద్, రాంశెట్టి హర్షిత, మాజీ కౌన్సిలర్లు శంకర్ రావ్, చాట్ల వంశీ, కాంగ్రెస్ నాయకులు జమిల్, రవీందర్ గౌడ్, రంగా రమేష్ గౌడ్,నర్సొళ్ల మహేష్,బల్ల శ్రీనివాస్, నిరంజన్,మెహర్ బాబా, గంగారాములు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది






## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్లో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ 35వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. గత 35 సంవత్సరాల నుండి ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ ద్వారా అకాడమీ వేలాదిమంది విద్యార్థులను కరాటే క్రీడాకారులుగా క్రీడాకారులను తీర్చిదిద్దడం అభినందనీయ మని వారు పొగడారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కరాటే మాస్టర్ మన్నాన్ ఇలాగే ఇంకా ఉన్నత స్థాయికిఎదగాలని నా ఆకాంక్ష అని అన్నారు. కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుంది"అని అన్నారు. కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్ వైపు ప్రోత్సహించాలని సూచించారు కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు అనంతరం అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ ఆది శ్రీనివాస్ కు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె.వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు





## - 4వ రోజు వైభవంగా పూజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా 4వ రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా శ్రీ సీతారాముల స్వామివారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు అనంతరం శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు శ్రీ రామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు శంకరమఠంలో రామాయణ ప్రవచనం నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.అలాగే రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంత పూజలు నిర్వహించి దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు చేశారు.

# 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ కు వేములవాడ అర్బన్ మండల ఆర్ఎంపి ఆధ్వర్యంలో సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ కు వేములవాడ అర్బన్ మండల ఆర్ఎంపి అధ్యక్షులు సురేందర్ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి క్యాషియర్ శ్రీధర్,రవీందర్, బండారి శ్రీనివాస్, రమేష్ తిరుపతి మస్తాన్ రామచంద్రం మధు మహేందర్ రాము మహేష్ కిషన్ రెడ్డి మరియు సంఘ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది.





# ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ లో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

## - వేములవాడ అగ్నిమాపక ఇంచార్జ్ శంకర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలోని ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ లో అగ్నిమాపక ఇంచార్జ్ శంకర్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా వారం రోజుల పాటు అన్ని హాస్పిటల్స్ లో అవగాహన కల్పిస్తూ ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిబ్బంది చంద్రశేఖర్ భాస్కర్ ప్రేమ్ చశీద్ జీవన్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.







# డా. మైపతి అరుణ్ కుమార్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న!!!

## - ఆదివాసీ జీూజ మణుగూరు మండల అధ్యక్షులు శ్రీ సోడె రవికుమార్ దొర

**నీలగిరి వార్త మార్చి 22, పినపాక ప్రతినిధి.**

22-03-2026 ఈరోజు తుడుం దెబ్బ రాష్ట్ర- జిల్లా కమిటీ నిర్మాణాల లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కోసం బయలుదేరిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా మైపతి అరుణ్ కుమార్ ను అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు వెంటనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మైపతి అరుణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని మణుగూరు ఆదివాసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. విడుదల చేయకుంటే ఏజెన్సీ రణరంగంగా మారుతుందని హెచ్చరించారు. ఏజెన్సీలో ఆదివాసులు స్వేచ్ఛగా సమావేశాలు పెట్టుకునే హక్కు కూడా లేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొంతమంది ఆదివాసీలపై చేస్తున్న దౌర్జన్యాన్ని ఆదివాసి జేఏసీ సంఘం చూస్తూ ఊరుకోదని త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాం.



# బడ్జెట్ కేటాయింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 22**



తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: మొన్న రాష్ట్ర శాసన సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్ర స్థాయి కేటాయింపులు కాకుండా, ప్రాంతాల వారీగా ఏ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంత రైతాంగానికి నీళ్లు అందించే సీతారామ ప్రాజెక్టుకి కేటాయించిన 300 కోట్ల రూపాయిలు ఎలా సరిపోతాయి? ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేయలేదు? ఖమ్మం జిల్లాకు ఎందుకు యూనివర్సిటీ మంజూరు చేయలేదు? మున్నేరు నదికి ఇరువైపులా ఎప్పుడు గోడ నిర్మిస్తారు? పల్లిపాడు గ్రామం నుండి గుబ్బగుర్తి మీదుగా ఏనుకూర్ వరకు ఎందుకు నాలుగు లైన్ల రోడ్ మంజూరు చేయలేదు? ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గం లో కట్టినట్లు 1/70 ప్రాంతంలో ఉన్న ప్రతి మండలానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పు తెలుసుకుని రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు సమంగా విడుదల చేయాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

# మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరిక

**చిట్యాల మార్చి 22 నీలగిరి వార్త**

చిట్యాల మండల కేంద్రంలోని కిరాణా షాపు యజమానులతో చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన షాపు యజమానులకు పలు కీలక సూచనలు మరియు హెచ్చరికలు జారీ చేశారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గుట్కా, సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని ఎస్ఐ కఠినంగా ఆదేశించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి మైనర్లకు మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కిరాణా షాపు యజమాని తమ షాపు వద్ద మరియు షాపు పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల నియంత్రణకు మరియు షాపుల భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడానికి వ్యాపారస్తులందరూ పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ కోరారు.



# కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి

**పెద్దపల్లి జిల్లా, మార్చి 22, నీలగిరి వార్త**

పెద్దపల్లి కార్మిక అధికారిణి హేమలత తీరుపై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు న్యాయం చేయాల్సిన అధికారిణి వారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం చెన్నూర్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి కు దళిత బహుజన లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ, పెద్దపల్లి కార్మిక అధికారిణి హేమలత ప్రభుత్వం నుంచి కార్మికులకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసరపు అభ్యంతరాలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ఈ విషయంపై గతంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ, వారు మందలించిన తర్వాత కూడా అధికారిణి ప్రవర్తనలో మార్పు కనిపించలేదని పేర్కొన్నారు. అలాగే, గతంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో విధులు నిర్వహించిన సమయంలో కార్మికుల తరఫున మాట్లాడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సహా పలు తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. దీనివల్ల ప్రస్తుతం కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయని వివరించారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారిణి ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని, తక్షణమే ఆమెను బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను అర్హులైన కార్మికులకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు తదితరులు పాల్గొన్నారు.



# నూతన కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణకు పద్మశాలి కులబంధువుల ఘన సన్మానం










**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ 25వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటా: కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డుకు నూతనంగా కౌన్సిలర్ గా ఎన్నికైన కొక్కుల బాలకృష్ణ (రాజు)ను పద్మశాలి కులబంధువులు మరియు ఆత్మీయులు ఘనంగా సన్మానించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి వార్డు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ కుల బాంధవుడైన బాలకృష్ణ కౌన్సిలర్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని కొనియాడారు. వార్డు అభివృద్ధిలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మానం అనంతరం కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు తనను గౌరవించి సన్మానించిన కుల బాంధవులకు, ఆత్మీయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 25వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు, వార్డు ప్రజలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్








**నీలగిరి వార్త ప్రతినిధి**

భారతదేశపు అత్యంత ధైర్యవంతులుగా నిలిచిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి నేడు. 1931 మార్చి 23న, బ్రిటిష్ వలస ప్రభుత్వం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఉరితీసింది. వీరుల ఉరిశిక్షలు అమలు జరిగి దాదాపు శతాబ్దం కావస్తున్నా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు నేటికీ ఒక అపురూపమైన భావజాల చిహ్నంగా, అన్యాయానికి, అణచివేతలకు వ్యతిరేకంగా బలాన్ని ఇచ్చే శక్తిగా నిలిచారు. పంజాబ్ రాష్ట్రం బంగా ప్రాంతంలో విద్యావతి కిషన్ సింగ్ దంపతులకు 1907 సెప్టెంబర్ 28న భగత్ సింగ్ జన్మించారు. పంజాబ్ రాష్ట్రం లూథియానాలో రాల్లి దేవి, రామ్ లాల్ థాపర్ దంపతులకు 1907 మే 15న సుఖ్ దేవ్ జన్మించారు. మహారాష్ట్ర పూణే సమీపంలో బీమా ఖేద్ వద్ద పార్వతి దేవి భాయి, హరినారాయణ దంపతులకు 1908 ఆగస్టు 24న శివరామ్ హరి రాజ్ గురు జన్మించారు. వివాహం ఇష్టం లేక భగత్ సింగ్ డిల్లీ వెళ్ళడం, పై చదువుల కోసం అక్కడికి చేరిన మిత్రులు సహా ఇతరులను కలిపింది భగత్ సింగ్, భగవతీ చరణ్ స్థాపించిన నౌజవాన్ భారత్ సభ. డిల్లీ, ఆగ్రా, అమృత్ సర్, లాహోర్, లక్నో వంటి ప్రాంతాలను ముఖ్య కేంద్రాలుగా చేసుకొని కార్యకలాపాలను నిర్వహిస్తు చంద్రశేఖర్ అజాద్ అధ్యక్షుడిగా కర్తార్ సింగ్ సంతకాలతో ఉన్న హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ లో చేరారు. అదే సమయంలో అర్జున్, ప్రతాప్ వంటి పత్రికల్లో భగత్ సింగ్ పని చేస్తు అనేక కాలమ్స్ రాసారు. సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా చేపట్టిన శాంతియుత నిరసన ప్రదర్శన పై సూపరింటెండెంట్ జేమ్స్ ఏ. స్కాట్ ఆదేశాలతో జరిపిన లాఠీ ఛార్జ కారణంగా లాలా లజపతిరాయ్ తీవ్రంగా గాయపడి మృతి చెందరు. లాలా లజపతిరాయ్ మృతికి ప్రతీకారంగా జేమ్స్ ఏ. స్కాట్ కు బదులు పొరపాటున శాండర్స్ అలాగే భారతీయ కానిస్టేబుల్ చిన్నన్ సింగ్ లను అజాద్, భగత్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు హత్య చేసి పారిపోయారు. అప్పటికే చంద్రశేఖర్ అజాద్ పై కాకోరీ కుట్ర కేసు ఉండటం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి నమోదైన హత్య కేసులు, బాంబుల తయారీ, ఆయుధాలు వంటి కేసులు నమోదు అయ్యాయి. వలస ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కఠినమైన రెండు చట్టాలకు నిరంకుశ పాలనకు నిరసనగా భగత్ సింగ్, భటుకేశ్వర్ దత్ పార్లమెంటులో బాంబులు విసిరి అరెస్ట్ కావడం, విచారణ సమయంలో వలస ప్రభుత్వపు న్యాయస్థానంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు విప్లవం అంటే మార్పు తప్ప మరొకటి కాదని తమ గళం వినిపించడంతో ముగ్గురు వీరులకు కోర్ట్ 1931 మార్చి 24 తేదీకి ఉరిశిక్ష విధించింది. ఎంతో బలమైన కట్టడాలతో నిర్మించిన జైలు గోడలు, జైలు ప్రాంగణంలో ఉన్న అనేక గోడలు, చిన్న ద్వారం తప్ప పూర్తి గోడలతో ఉన్న జైలులో గాలి కంటే వేగంగా ఏ విషయమైనా ఖైదీలకు తెలుస్తుంది. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఉరితీసిన రోజు జైలు ప్రాంగణంలో ఓ ఖాళీ స్థలంలో జైలు అధికారులు, సిబ్బంది కట్టెలు సేకరించడం మొదలుపెట్టారు. ఉరితీసిన తర్వాత ఆ ముగ్గురినీ అక్కడే దహనం చేస్తారని ఖైదీలు అనుకున్నారు. ఖైదు చేయబడిన విప్లవ ఖైదీలు ఎదురైన ప్రతి జైలు అధికారిని ఏమి జరుగుతుందో అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. జైలు గేట్ల వెలుపల మాత్రమే కాదు లాహోర్ అంతటా అశాంతితో నిండి ఉంది. ముగ్గురు విప్లవకారులకు ఉరిశిక్ష మరుసటి రోజైన మార్చి 24న అమలు చేయనున్నారని, తద్వారా వారు మార్చి 23న కుటుంబ సభ్యులు, బంధువులతో చివరి సమావేశం జరుపుకోవచ్చని సమాచారం అందిందని మార్చి 23 నాటి వార్తా పత్రికల ప్రకటనలు నాడు వెలువడ్డాయి. సాదాసీదాగా ఉండే జైలు ఉద్యోగి భర్కత్ దుఃఖభరితమైన కళ్ళలో నీళ్లతో పరుగెత్తుకుంటూ వెళ్ళి వణుకుతున్న గొంతుతో సబ్ కుచ్ ఖతమ్ హో గయా అంతా అయిపోయింది అంటూ ఈరోజే ఉరి తీస్తారని సర్దార్ చెబుతున్నారు అని జైలు అధికారులు విప్లవ ఖైదీలకు వందేమాతరం తెలియజేశారు అని భర్కత్ అన్నాడు. భర్కత్ మాటలు విని ఖైదీలు తీవ్రంగా కలత చెందారు. ఉరిశిక్షను ఒక రోజు ముందే అమలు చేయడం బ్రిటిష్ ప్రభుత్వం కుటిలమైన ఎత్తుగడను ప్రశ్నిస్తూ ఖైదీల మనసుల్లో ఆలోచనలు సుడిగుండంలా తిరిగాయి. నగరంలో ఉద్రేకాలు తీవ్రంగా ఉన్నందున, బ్రిటిష్ ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉరిశిక్షలను 12 గంటల ముందుగా అమలు చేయడం జరుగుతుందని భావించారు. భర్కత్ ను తిరిగి భగత్ సింగ్ వద్దకు వెళ్ళి ఖైదీల జ్ఞాపకార్థంగా దాచుకోవడానికి ఒక వస్తువును అడగమని కోరారు అని చెప్పడంతో ఒక నల్లని ఫౌంటెన్ పెన్ను, ఒక దువ్వెన ఆ దువ్వెన భగత్ సింగ్ పేరుతో చెక్కి ఉన్న రెండు వస్తువులు భగత్ సింగ్ ఇచ్చారు. ప్రతి సాయంత్రం 7 గంటలకు వచ్చే ప్రధాన వార్డర్ చత్తర్ సింగ్ ఆ రోజు సాయంత్రం 4 గంటలకే రావడం మూడు గంటల ముందే ఎందుకు వచ్చారని ఖైదీలు అడగ్గా అతను భావోద్వేగానికి లోనై మాట్లాడలేకపోవడం, కొన్ని నిమిషాల తర్వాత తేరుకుని, అంతిమ ఘడియ వచ్చేసిందని ఆ ముగ్గురినీ సాయంత్రం 7 గంటలకు ఉరితీస్తారని చెబుతు ఇప్పుడు వారిని కాపాడటానికి ఏమీ చేయలేమని ఖైదీలతో అన్నారు. సెంట్రల్ జైలులోని ప్రతి మూలలో వారి నిశ్శబ్దం, ఇతర ఖైదీల నిశ్శబ్దం ఆవరించింది. సాయంత్రం 7 గంటలకు కొద్దిసేపటి ముందు, భగత్ సింగ్, శివరామ్ రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ థాపర్ లను 14వ నెంబర్ గది నుండి బయటకు తీసుకువచ్చి ఉరితీసే గది వైపు తీసుకెళ్తుండగా వీరులు నడుస్తూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటు బిగ్గరగా నినాదాలు చేశారు. అది విన్న జైలు లోని ఇతర ఖైదీలు కూడా అంతే ఉత్సాహంతో స్పందించారు. వెంటనే, జైలు మొత్తం "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదాలతో మారుమోగింది. ఆ నినాదం రాజకీయ సంబంధం లేని ఖైదీలకు కూడా పాకింది. వారు కూడా అదే నినాదాన్ని అరవడం మొదలుపెట్టారు, ఆ నినాదాలు జైలు అంతటా ప్రతిధ్వనించాయి. ఆ తర్వాత, అక్కడ భయంకరమైన నిశ్శబ్దం ఆవరించింది. ఆ రాత్రి, లాహోర్ సెంట్రల్ జైలులో ఎవరూ ఏమీ తినలేదు, ఎవరూ నిద్రపోలేదు. వీరుల మృత దేహాలను జైలు వెనుక వైపు గోడలు పగలగొట్టి గట్టి బందోబస్తు నడుమ సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు. ఉరి వార్త దేశ నలుమూలలకు వేగంగా వ్యాపించి, దేశవ్యాప్తంగా ప్రజల్లో దుఃఖాన్ని, ఆగ్రహాన్ని రగిలించింది. వీరుల అమరత్వం వారి ధైర్యానికి, ప్రతిఘటనకు శాశ్వత చిహ్నాలుగా మార్చింది, స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి తరతరాలకు స్ఫూర్తినిచ్చింది, దేశంలో అనేక పోరాటాలకు స్ఫూర్తిని ఇస్తూనే ఉంది, మరో వందేళ్లు అయిన స్ఫూర్తినిస్తుంది.

**జర్నలిస్ట్**
**అనిల్ భగత్..**

# యువత క్రీడల వైపు దృష్టి సారించాలి ఎస్సై

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

చాగల్లు యువత వ్యసనాలవైపు మళ్ల కుండ క్రీడలవైపు దృష్టి సారించాలని చాగల్లు ఎస్సై నరేంద్ర సూచించారు. చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన యువకులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చుట్టుపక్కల గ్రామాల యువతతో క్రికెట్ టోర్నమెంట్ను ఆదివారం నుండి నిర్వహిస్తున్నారు. ఈ టోర్నీలో ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా శ ఎస్పీ డి.నరసింహ కిషోర్ వారి ఆదేశాల మేరకు, డీఎస్పీ జి దేవకుమార్ ఆధ్వర్యంలో చాగల్లు ఎస్ఐ అయిన కె . నరేంద్ర తన సిబ్బందితో కలిసి పాల్గొని, సదరు యువకులు మరియు గ్రామస్తులతో మమేకం కావడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామీణ ప్రాంతంలో క్రీడలు ఆడటం వలన మద్యం మరియు మాదకద్రవ్యాలకు బానిస అవ్వకుండా ఉండటమే కాకుండా చాలా ప్రయోజనాలు కలుగుతాయని, ఈ క్రీడల వలన శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, సామాజిక నైపుణ్యాలు మెరుగుపడతాయని, అదేవిధంగా నాయకత్వ లక్షణాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపినారు. అందువలన ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను చాగల్లు ఎస్సై అభినందించినారు. ఇటువంటి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపడుతూ



యువతను చెడు అలవాట్లు మరియు డ్రగ్స్ జోలికి పోకుండా చూడటంలో భాగం కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు గ్రామ పెద్దలు కూడా పాల్గొనడం జరిగినది.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖ/మధురవాడ నీలగిరి వార్త ప్రతినిధి

గ్రేటర్ విశాఖ ఏపీఈపిడిసిఎల్ జోన్ 3 పరిధి పరదేశిపాలెం సబ్ స్టేషన్ నందు గల 11కేవి పరదేశిపాలెం ఫీడర్ మరియు మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కేవి జెకే లేఔట్ ఫీడర్ లైన్లు మరమ్మత్తు పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయము కలుగునని ఆపరేషన్ జోన్-3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సింహాచలం నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ లైన్లకు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు పరదేశిపాలెం ఈడబ్ల్యూఎస్ కాలనీ,కొత్త పరదేశిపాలెం,పాత పరదేశిపాలెం,డంపింగ్ యార్డ్ ఇండస్ట్రీస్, చిలుకూరు లేఅవుట్,మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.



# జగన్ సీఎం అయినప్పుడే ప్రజలకు న్యాయం

## - జగన్ సీఎం అయ్యేలా దీవించు తల్లి..

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి -పెద్దేవం గ్రామంలో గార్లమ్మ తల్లికి వైసిపి నేతల పూజలు పెద్దేవం,ప్రజలకు నిజాలు చెప్పి ప్రజాహిత పాలన సాగించి సంక్షేమ ప్రదాతగా పేరు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం పెద్దేవం గ్రామంలో గార్లమ్మ తల్లి అమ్మవారిని రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆధ్వర్యంలో దర్శించుకున్నారు. రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు, నియోజకవర్గాల పరిశీలకులు గిరజాల బాబు, నక్క రాజబాబు గార్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరై గార్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు పార్టీకి మెండుగా ఉండాలని అమ్మవారిని ప్రార్ధించారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆ గార్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు అందించాలని, ప్రజలకు న్యాయం జరగాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా గార్లమ్మ తల్లి అమ్మవారు చల్లని దీవెనలతో జగనన్నను ప్రజలను దీవించాలని ప్రార్ధించారు.

ఈ కార్యక్రమంలోకొవ్వూరు మండలం అధ్యక్షులు వెంపా సురేష్,రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రెటరీ సుంకర సత్యనారాయణ, రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ కార్యదర్శి వామిశెట్టి



పరమేశ్వరరావు, ద్వారకాతిరుమ ట్రస్ట్ మాజీ డైరెక్టర్ జ్యోతి శ్రీనివాస్ ,అన్నదేవరపేట సొసైటీ మాజీ అధ్యక్షులు పోసిన శ్రీ కృష్ణ దేవరాయలు, కొవ్వూరు మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాసరావు, తిరుగుడుమెట్ట సర్పంచ్ వల్లభశెట్టి చిన్ని, వేగేశ్వాపురం సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు,సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


# ప్రయివేటు కార్యకలాపాలకు తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల తలుపులు


## - సెలవురోజున పాఠశాల గదుల్లో గుర్తు తెలియని వ్యక్తుల హల్చల్


## - విద్యాశాఖపై గ్రామస్తుల ఆగ్రహం

కాజులూరు మర్చి 22 నీలగిరి వార్త ప్రతినిధి

కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన మండలపరిషత్ పాఠశాల సెలవురోజున తెరుచుకోవడం చర్చకు దారితీసింది. ఆదివారం మధ్యాహ్నం నుండి రాత్రి 8గంటల వరకూ హెచ్ఎమ్ గది తెరిచి గుర్తు తెలియని వ్యక్తులు ఆగదుల్ని వాడడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల గదుల్ని గుర్తు తెలియని వ్యక్తుల అధీనంలో ఉంచడం పట్ల గ్రామస్తులు మండిపడుతున్నారు. సుమారు 124 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈపాఠశాలలో పూర్వ విద్యార్థులకు సంబంధించిన ముఖ్యమైన రికార్డులన్నీ ఈ తరగతి గదుల్లోనే ఉంటాయి. ప్రభుత్వం ఇచ్చిన ఖరీదైన టీవీ ఇతర సామాగ్రి కూడా ఈ గదుల్లోనే ఉంటాయి. ఈ గదుల్లోనే గుర్తు తెలియని వ్యక్తులు ఉండడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. స్థానికంగా నిర్వహిస్తున్న ఓ ప్రయివేటు కార్యక్రమ నిర్వహణకు ఈ తరగతి గదుల్ని కేటాయించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ పాఠశాలని సిబ్బంది లేకుండా తెరిచి అనధికార కార్యకలాపాలు చేపట్టడంపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. హెచ్ఎమ్ గదులు తెరిచిన విషయం తెలీదు : ఎమ్ఈఓ డేవిడ్ఆర్యవటం గ్రామంలో ప్రయివేటు కార్యక్రమానికి సంబంధించిన అవసరం మేరకు పాఠశాల వెనక గదుల్ని కేటాయించాలని స్థానిక నాయకులు అడిగారని ఎమ్ఈఓ డేవిడ్ తెలిపారు. ఐతే పాఠశాల హెచ్ఎమ్, ఉపయోగంలో ఉన్న తరగతి గదుల్ని తెరిచి వినియోగించిన విషయం తమకు తెలియదని ఆయన స్పష్టం చేశారు.



# భారతీయ బౌద్ధ దమ్మ భారతీయుల వారసత్వం

రాజోలు మార్చి 22

నీలగిరి వార్త ప్రతినిధి

భారతీయ బౌద్ధ దమ్మ భారతీయుల వారసత్వం అని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు జగడం సత్యనారాయణ అన్నారు. భారతీయ బౌద్ధ దమ్మ వారసత్వ సాంస్కృతిక ప్రచార రథం కార్యక్రమంను బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా కోనసీమ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ప్రచారరథం నిర్వహణలో పాల్గొన్న పొన్నమండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుక్కల బేబీ కుమారి రాజోలు మండలంలోని జగ్గన్నపేట సెంటరులో ఉన్నా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలంకరణ చేసారు. అనంతరం జగడం సత్యనారాయణ, బి వివి సత్యన్నారాయణ, మెడబల రాజ్ కుమార్, బొడ్డుపల్లి చిట్టిబాబు, దేవరపల్లి శ్రీనివాస్, కలిగితి పళ్ళంరాజు, ఎ.అబ్రహం, ఉచ్చుల వెంకట్రావు, ఆనందవర ప్రసాద్, జె నానిలు పంచశీల జెండా ఊపి ప్రచార రథంను ప్రారంభించారు. డా:బిఆర్ అంభేద్కర్ అంతిమ ఆశయం ప్రబుద్ధ భారత్ నిర్మాణం అన్నారు. ఆ ఆశయంను ప్రజలలోనికి తీసుకెళ్ళడానికి, దుఖ నివారణకు మార్గాన్ని, పరిష్కారం,శాంతిని, సమానత్వం కొరకు గౌతమ బుద్ధిని మార్గం లోనడవాలని యువకులకు కమిటీ ద్వారా పిలుపునిచ్చారు. 3-5-2026వ తేదీన ఆదుర్రులో జరగ బోవు బుద్ధ జయంతి కార్యక్రమమునకు పెద్ద ఎత్తున ప్రజలు




తరలిరావాలని కమిటీ నాయకులు కోరారు. ఈకార్యక్రమములో ఆదుర్రు బుద్ధ విహార్ట్రస్ట్ మెంబరు, సెక్రటరీ ఎస్.ఎస్.ఆర్ భూపతి, సినియర్ ఉపాసకులు మట్టా వెంకట్రావు, బిఎస్ఐఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి సత్యన్నారాయణ, బిబి ఆర్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరి పెట్టా శ్రీను, కాట్రు అప్పారావు, చీకురు మెల్లి క్రిష్ణమూర్తి, పోలమూరి శ్యాంమ్ బాబు, బయ్యే రాము, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పులిని పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం

## - కొసిరెడ్డి గణేష్...

ఏలేశ్వరం మార్చి 22, నీలగిరి వార్త ప్రతినిధి




పులిని పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని సిపిఎంఎల్ లిబరేషన్( వినోద్ మిశ్రా ) రాష్ట్ర కార్యదర్శి కొసిరెడ్డి గణేష్ అన్నారు ఆదివారం మర్రివీడు పంచాయతీ పరిధి పరిమితడక లో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులుకు వ్యతిరేకంగా రోడ్డుపైనిరసన తెలుపుతున్న. గిరిజన సంఘం నాయకులు గిరిజనులు..గత రెండు నెలల నుండి కంటిమీద కునుకు లేకుండా జీవిస్తున్న ప్రత్తిపాడు రంప చోడవరం నియోజవర్గాల్లో పులి సమస్యపైప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకునిభయభ్రాంతులకు గురవుతున్నారు.. అదిగో ఇదిగో పట్టుకుంటున్నా ము అంటు. ఫారెస్ట్ పోలీసు ప్రభుత్వ అధికారులు రోజు హడావిడి తప్ప. పులిని పట్టుకోవడంలో విప్లవం చెందుతున్నారు. ఇప్పటివరకు ఈ పులి. ఆవుల్ని. గేదెలను 20 వరకు తిన్నట్లు సమాచారం ఉంది.. ప్రస్తుతం పులి అడ్డతీగల మండలం 59 కొత్తూరు పాడు లో గేద పెయిన్. చంపినది 59కొత్తూరుపాడు మీదుగా ఏలేశ్వరం మండలం కంబాలపాలెం వైపు వెళ్ళినట్లుగా జాడలు తెలుస్తున్నాయి ఇప్పటికీ ఫారెస్ట్ అధికారులు చూసుకోవడం వెళ్లిపోవడంతప్ప సరైన రీతిలో పట్టుకోవడం లేదు దీన్ని బట్టి ప్రతిరోజు అడవికి వెళ్లేగిరిజన ప్రజల ప్రాణాలకు. ముప్పు వాటిల్లుతుందేమో అని అందరూ భయం భయంగా బ్రతుకుతున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు స్పెషల్స్ స్యాడ్ను ప్రత్యేక బృందాలను పంపిస్తున్నాను అని చెప్పారు కానీ వారు వచ్చారు తెలవదు. ఉన్నారు తెలవదు. కానీ ఆవుల్ని గేదెల్ని పులి చంపవాటికి నష్టపరిహారంగా మన ఎమ్మెల్యే గారు మొక్కుబడిగా కొంత ప్రభుత్వసహాయం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి కానీ ప్రజల ప్రాణాలు పోయాక. మళ్లీ వస్తా య. అనేది ఆలోచించాలని. అడవి జంతువులకు ఫారెస్ట్ చట్టాలు ఉన్నాయి కాబట్టి పులిని చంపకూడదు అంటున్నారు. ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత ఎవరు ఏమి చేసింది లేదు. ఇప్పటికైనా. రేక్కాడితే గాని డొక్కాడని మా గిరిజనులకు. అడవికి వెళ్లకపోతే పొట్ట గడవదు కనుక తొందరగా. ఈ పులిని బంధించి మాకు రక్షణ కల్పిస్తారని పరిమితడక గ్రామంలో. ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వంలో గిరిజనులు పరిమితడకరోడ్డు పై నిరసన కార్యక్రమం నిర్వహించారు.